వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 07 జూన్ 2023

## రెవెన్యూ శాఖలో బదిలీల ప్రకంపనలు

**- బదిలీ అయ్యేందుకు నిరుత్సాహంగా ఉన్న అధికారులు**

**ఓబులవారిపల్లె, జూన్ 6, ప్రభాతవార్త:**

రైల్వేకోడూరు నియోజకవర్గంలో భారీ సంఖ్యలో రెవెన్యూ శాఖలో బదిలీల ప్రకంపనలు రేకెత్తిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డిప్యూటీ తహసీల్దార్ల స్థానంలో తహసీల్దార్‌గా పని చేస్తున్న దాదాపు రాష్ట్రంలో చాలా వరకు వారిని రీవర్షన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో తహసీల్దార్ స్థానంలోకి రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష ఉత్తర్వులు జారీ చేయడంతో కొంత మంది బదిలీ అయ్యేందుకు నిరుత్సాహం చూపుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా నూతన జిల్లాలకు ఎంపికైన తరుణంలో తహసీల్దార్ కొరత వేధించడంతో గత్యంతరం లేక అధికారులు డిప్యూటీ తహసీల్దార్లను ఇన్‌ఛార్జి తహసీల్దార్ బాధ్యతలు చేపట్టి ఒకరకంగా నక్కచ్చిగా బాధ్యతాయుతంగా విధులు చేపట్టినప్పటికీ ఎక్కడా విమర్శలకు తావులేకుండా ప్రజా సమస్యల పట్ల స్పందించి సమస్యలు పరిష్కారం దిశగా నడిపించారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ పదవుల పందేరంలోనూ బదిలీలు కాకుండా కొందరి అధికారులతోనూ నాయకుల అండదండలు ఉన్నా కానీ వాటి ప్రభావం ఏమీ చూపలేదనే చెప్పవచ్చు. ఏది ఏమైనా ఎట్టకేలకు డిప్యూటీ తహసీల్దార్ స్థానచలనం చేయించి యథావిధిగా వారి స్థానాలకు వారికి బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కొంత మంది నాయకుల ఒత్తిడితో కొంత మందిని బదిలీ చేసినట్లు తెలుస్తోంది.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**దువ్వూరు, జూన్ 6, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కానగూడూరు గ్రామానికి చెందిన మోహన్(26) అనే యువకుడు తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. కానగూడూరు గ్రామానికి చెందిన మోహన్ హైదరాబాదు నుంచి మోటటూరు సైకిల్‌పై కానగూడూరుకు వస్తుండగా మహబూబ్‌నగర్ జిల్లా కొత్తకోట వద్ద మోటారు సైకిల్ అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో మోహన్‌కు తీవ్ర గాయాలు కాగా అక్కడ ప్రథమ చికిత్స చేయించుకొని బంధువులు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. చికిత్స పొందుతూ మోహన్ మంగళవారం మృతి చెందాడు. కానగూడూరు వాసి తెలంగాణలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కానగూడూరులో విషాధచాయలు అలుముకున్నాయి. కొత్తకోట పోలీసులు ప్రొద్దుటూరు ఆసుపత్రికి వచ్చి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జనసంద్రం మధ్య నారా లోకేష్ పాదయాత్ర

### అడుగడునా ప్రజలు నీరాజనాలు

**కడప వైద్యవిభాగం, జూన్ 6, ప్రభాతవార్త:**

కడప నియోజకవర్గానికి సంబంధించి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర మంగళవారం నగరంలో జనసంద్రం మధ్య సోరుగా సాగింది. కడప నగరం బిల్టప్ సర్కిల్ పుత్తా ఎస్టేట్ నుంచి సాయంత్రం 4 గంటల నుంచి టీడీపీ యువ నాయకులతో నారా లోకేష్ సెల్ఫీలు ఇవ్వడం జరిగింది. అనంతరం భారీ ఎత్తున అభిమానులు కేక్ కట్ చేయగా క్రేన్‌తో గజమాలలో నారా లోకేష్‌కు అభిమానులు బ్రహ్మరథం పట్టారు. యువగళం పాదయాత్ర బెల్ట్ ఆఫ్ సర్కిల్ నుంచి మోచంపేట 2వ గాంధీ బొమ్మ, చెన్నూరు బస్టాండు, వన్‌టౌన్ సర్కిల్, గోకుల్, కృష్ణా, అన్నమయ్య సర్కిల్, నమస్తే బోర్డు మీదుగా అప్సరా సర్కిల్, చిన్నచౌకు మీదుగా టీడీపీ నాయకులు, టీడీపీ యువ నాయకులతో మద్రాస్ రోడ్డంతా జనసంద్రంతో నిండిపోయింది. దారి పొడవునా బాణఆాఈ సంచా, డప్పులు, వాయిద్యాలతో జోరుగా పాదయాత్ర జరిగింది. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు అధ్యక్ష కార్యదర్శులు నగర అధ్యక్ష కార్యదర్శులు ఉపాధ్యక్షులు, టీడీపీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**లోకేష్‌బాబుకు గజమాలతో సన్మానం..**

యువగళం పాదయాత్ర సందర్భంగా కడప నగరంలో మంగళవారం సాయంత్రం అప్సరా సర్కిల్ నందు కత్తి రవీంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను గజమాలతో టపాసులు పేల్చి పూల వర్షంతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది చంద్రబాబు అధ్యక్షతన రామరాజ్యమే ఆయన ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమం కోసం ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్రాన్ని అన్ని విధానాలు దేశంలోని అగ్రస్థానంలో నిలుపుతాడని మళ్లీ పూర్వ వైభవం రాష్ట్రంకు



వస్తుందని రాష్ట్ర ప్రజలందరూ ఆయనను ఆశీర్వదించి అభిమానించి తెదేపాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొండా సుబ్బయ్య మాట్లాడుతూ చంద్రబాబునాయుడు రాబోయే ఎన్నికల్లో యువతకు 40% సీట్లు ఇచ్చి వారిని మంచి నాయకులుగా తయారు చేసి రాష్ట్ర భవిష్యత్తు కోసం లోకేష్‌బాబుతో సమానంగా వారిని తయూరు చేసి అభివృద్ధికి తోడ్పడే విధంగా తయారు చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కడప నాయకులు బండి జయశేఖర్, జనార్ధన్‌రెడ్డి, నాదెల దస్తగిరి రియాజ్, కత్తి బ్రదర్స్, ఆయన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ఇన్ స్పెక్టర్లు ఎక్కడ ..?

### తిను బండారాల్లో కల్తీ జోరు.. - టెస్టింగ్ సాల్ట్ వాడకం అధికం

### నూనె ఉత్పత్తుల్లో కల్తీలు





**రాయచోటి, జూన్ 6, ప్రభాతవార్త:**

మారుతున్న జీవన పరిస్థితులకు అనుగుణంగా మనిషికి అనేక జబ్బులు చుట్టుముడుతున్నాయి దీనికి తోడు ఆహార ఉత్పత్తులు అడ్డదిడ్డంగా చేయడం కల్తీ ఆహారాన్ని విక్రయించడం లాంటి వ్యవహారాలు మరింత అధికమయ్యాయి. డాబాలు, స్ట్రీట్ వ్యాపారులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక తినుబండారాల అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఫ్రూట్ సలాడ్ బండ్లు, ఇతర శీతల పానీయాల ఉత్పత్తులు, తీవ్ర కలుషితమైనవిగా ఉన్నప్పటికీ వాటిపై చర్యలు తీసుకునే వారు కరువయ్యారు. అధికారులు నామమాత్రపు దాడులతో సర్దుకుంటున్నారు. కొన్ని బిర్యాని సెంటర్లలో మాంసాన్ని ఫ్రిడ్జ్ లో పెట్టి రెండు మూడు రోజులు తరువాత కూడా తయారు చేసి విక్రయాలు చేస్తున్నారు అన్నమయ్య జిల్లాలో వందలాది హెూటల్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు స్ట్రీట్ హెూటల్స్ ఎక్కడబడితే అక్కడ ఉన్నాయి వీటిలో కల్తీ గుర్తించే అధికారులు లేకపోవడం ఆందోళన కలిగిస్తుంది జిల్లాలో కొత్తగా హెూటల్లో ఇతర తిను బండారాల అంగళ్ళు ఏర్పాటు చేసుకునే సమయంలో లైసెన్స్ కోసం సంబంధిత కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటున్నారు అయితే అధికారులు కనీసం ఆ దుకాణాలకు వెళ్లి పర్యవేక్షించే పరిస్థితి లేక పోతుంది మామూళ్లు తీసుకొని అనుమతులు ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి కొన్ని హెూటల్స్‌లో కస్టమర్లు ఆహారం సక్రమంగా లేదని ఫిర్యాదు చేసిన అధికారులు నామమాత్రపు వార్నింగ్‌తో సరిపెట్టుకున్నారు రాయచోటి పట్టణంలో ఉన్న పలు హెూటల్లు కనీస పరిశుభ్రత ఉండడం లేదు దీనిపై నిరంతరం పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టి పట్టనట్లు ఉండడంతో ఇష్టారాజ్యంగా హెూటల్లో కల్తీ సరుకులు కల్తీ ఆహారం ప్రజలకు విక్రయిస్తున్నారు ధరల సైతం అమాంతంగా పెంచారు అన్ని వస్తువులు మార్కెట్ ధర కంటే అధికంగా ఇక్కడ ఇస్తున్నారు. బిర్యానీలు ఇతర ఆహార పదార్థాలు సైతం హెూటల్ ను బట్టి 190 నుంచి 500 దాకా విక్రయిస్తున్నారు. హెూటల్ యజమానులు నాసిరకం పొడర్లు వేసి టీ కాఫీ చేసి కస్టమర్లకు అందజేస్తున్నారు దీంతో ప్రజల ఆరోగ్యం ముఖ్యంగా గ్యాస్ ట్రబుల్ తదితర వ్యాధులు వస్తున్నాయి టీ హెూటల్ చుట్టూ మురికి నీరు తాగి పడేసిన కప్పులు ఈగలు దోమలు కుక్కలు సంచరిస్తున్నాయి హెూటల్లో కల్తీ ఆహారానికి సంబంధించి పరీక్షించే ల్యాబ్ ల కొరత కూడా ఉంది రాష్ట్ర విభజనకు ముందు హైదరాబాదులో ల్యాబ్ సౌకర్యం ఉండేది ప్రస్తుతం విశాఖపట్నంలో ల్యాబ్ ఏర్పాటు జరుగుతున్నది. కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆహార కల్తీని పరీక్షించే అవకాశాలు తక్కువగా ఉన్నాయి ఆహార కల్తీ కి సంబంధించిన ల్యాబ్ ఏర్పాటు చేసే విషయంలో గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేశాయన్న విమర్శలు ఉన్నాయి టేస్టింగ్ సాల్ట్ వాడకం రాయచోటి పట్టణంలో అధికంగా ఉన్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రమాదకరమైన వాటిలో గుర్తింపుగా టేస్టింగ్ సాల్ట్ ను అన్ని ప్రాంతాల్లో నిషేధించారు అయితే రాయచోటి పట్టణంలో పలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో న్యూడిల్స్ తయారీ బిర్యానీ సెంటర్లలో రుచి కోసం టేస్టింగ్ సాల్ట్ విపరీతంగా ఉపయోగిస్తున్నారు. దీనివల్ల అనేక ప్రమాదకరమైన జబ్బులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు వీటిని అదుపు చేయాల్సిన ఫుడ్ ఇన్స్పెక్టర్లు ముడుపులు తీసుకుని చూసి చూడనట్లు ఉన్నారని విమర్శలు ఉన్నాయి అంతేకాకుండా మరికొన్ని ప్రమాదకరమైన కలర్లను ఆహార పదార్థాలలో ఉపయోగిస్తున్నారు. వాటిని అధికారులు నియంత్రించకపోవడం వల్ల అన్నిచోట్ల వాడకం అధికమైపోయింది వేసవికాలంలో బండ్లపై విక్రయించే జ్యూసుల్లో శుద్ధి జలాలను ఉపయోగించడం లేదు వాటిలో వేసే పండ్లు కుళ్ళి పోయినవి అందులో కలిపి ఇక్కడ ఇస్తున్నారు వినియోగదారులు వాడడం వల్ల అనేక జబ్బులకు గురవుతున్నారు.

# వరద బాధిత గ్రామాల్లో వేగవంతంగా మౌళిక వసతులు పూర్తి చేయాలి

### కలెక్టర్ గిరీషా ఆదేశం

**రాజంపేట అర్బన్, జూన్ 6 ప్రభాతవార్త**

అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధిత గ్రామాలైన తొగురుపేట, రామచంద్రాపురం గ్రామాల్లో మౌళిక సదుపాయాలు వేగవంతంగా చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అధికారులను ఆదేశించారు. మండలంలోని తొగురుపేట, రామచంద్రాపురం గ్రామాల్లో ఆయన పర్యటించారు. కాలినడకన అటవీ ప్రాంతంలో ఉన్న ఇళ్ల నిర్మాణానికి అనువైన స్థలం కోసం కలెక్టర్ పరిశీలించారు. కొండ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం కష్ట సాధ్యమని బాధితులు కలెక్టర్‌కు తేల్చి చెప్పారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టడంలో నెలకొన్న సమస్యలను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలు నిమిత్తం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్థులకు కేటాయించిన ఇళ్లస్థలాల లేఅవుట్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఎంతమందికి ఎన్ని ఎకరాలో, ఎన్ని ప్లాట్లు కేటాయించారని తహశిల్దారును ప్రశ్నించగా సుమారు 10 ఎకరాల్లో 120 మందికి ప్లాట్లు కేటాయించామని, ఇందులో రామచంద్రాపురం వారికి 40, తొగురుపేటవారికి 80 ప్లాట్లు ఇచ్చినట్లు తహశిల్దారు తెలిపారు. సదరు స్థలంలో ఇళ్లను నిర్మించేందుకు గల ఇబ్బందులపై గ్రామస్థులతో కలెక్టర్ ఆరా తీశారు. గ్రామస్థులు స్పందిస్తూ ఇళ్ల కోసం తమకు కేటాయించిన స్థలం కొండపైభాగంలో కొంత, కింద ప్రాంతంలో ఏటవాలుగా ఉందని, దానిని లెవల్ చేయాల్సి ఉందని, రహదారులు, నీటి వసతి ఏర్పాటు చేయాలని, అప్పటివరకు ఇళ్ల నిర్మాణం చేపట్టలేమని గ్రామస్థులు కలెక్టర్‌కు వివరించారు. ఇళ్లస్థలాన్ని లెవల్ చేసి అభివృద్ధి చేయడానికి గల అవకాశాలపై పంచాయతిరాజ్ అధికారులతో కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. కొండపైభాగంలో కేటాయించిన స్థలం లెవలింగ్ బాగానే ఉందని, దానిని మరింత అభివృద్ధి చేసి దారి ఏర్పాటు చేయాలని చెప్పారు. అక్కడే లేఅవుట్‌ను ఆనుకొని ఉన్న స్థలం ఎవరిది? ఎంత ఉందని కలెక్టర్ అడుగ్గా అది పట్టా భూమి, 2.50 ఎకరాలు తొగురుపేటకు చెందిన సుధాకర్ కుటుంబానికి చెందిందని అధికారులు, గ్రామస్థులు కలెక్టర్‌కు వివరించారు. ఆ స్థల యజమాని అంగీకరిస్తే ఆ భూమిని ప్రభుత్వం తరపున కొనుగోలు చేస్తామని, లేదా స్థలమే కావాలంటే మరొక ప్రాంతంలో స్థలం కేటాయించడం జరుగుతుందని, కొండకింద ఏటువాలు ప్రాంతంలో ఇళ్లను కేటాయించినవారికి అక్కడ ప్లాట్లు కేటాయించుటకు అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు సదరు వ్యక్తితో మాట్లాడి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రామచంద్రాపురంలో కొందరు తమకు వేరే ప్రాంతంలో ఇళ్లస్థలాలు కేటాయించాలని కలెక్టర్‌కు విన్నవించారు. తొగురుపేట, రామచంద్రాపురంలకు తాగునీటి సౌకర్యం కావాలని, ఇందుకు ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించాలని స్మశానం చుట్టూ ప్రహరీగోడ నిర్మించి నేటి వసతి కల్పించి స్మశానాన్ని



అభివృద్ధి చేయాలని ఆయా గ్రామాల్లో ఉన్న రైతులందరికి పంట రుణాలు మంజూరు చేయాలని రైతులు, గ్రామస్థులు కోరారు. వివిధ అంశాల్లో గ్రామస్థులు వెలిబుచ్చిన సందేశాలను సావధానంగా ఆలోచించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకుని త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఆ ప్రాంత ప్రజలను కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఆర్‌డిఒ భాస్కర్‌రెడ్డి, తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డి, హౌసింగ్ పిడి శివయ్య, పిఆర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇలు కెజెఎస్ చంద్రారెడ్డి, ప్రసన్నకుమార్, వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో ఆలయాలకు మహర్ధశ

### - నూతన ఆలయాల నిర్మాణాలకు ప్రభుత్వం పెద్దపీట

**సంబేపల్లె, జూన్ 6, ప్రభాతవార్త:**

రూ.26లక్షలతో పెద్దబడికిలోని మారెమ్మ ఆలయంలో పూర్తయిన ప్రకారం మరియు ఫ్లోరింగ్ నిర్మాణాలను వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, కార్మిక, కర్మాగారాల, బాయిలర్ల మరియు ఇన్సూరెన్స్ వైద్య సేవల ప్రభుత్వ కార్యదర్శి హరిజవహర్ లాల్‌నాయక్, జిల్లా కలెక్టర్ గిరీష, ఎస్పీ గంగాధర్‌రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. దుశ్శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన ఆలయాల నిర్మాణాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. అపర శ్రీకృష్ణ దేవరాయలుగా పేరొందారన్నారు.

**మారెమ్మ పల్లకి సేవలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**

పెద్దబిడికి పరకలబండ బిడికిలలలో వేర్వేరుగా జరిగిన మారెమ్మ పల్లకిలలో సేవలు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు.



పెద్దబిడికి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

పెద్దబిడికి సమస్యలను కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తీసుకెళ్లారు. పెద్దబిడికి ఆడవికమ్మపల్లెలో సెల్ టవర్లు లేక ఈ ప్రాంతాల ప్రజలు సెల్, నెట్ వర్క్ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని త్వరితగతిన సెల్ టవర్లు ఏర్పాటు చేయించాలని కోరారు. పెద్దబిడికిలో పొసెషన్ సర్టిఫికెట్లను త్వరగా మంజూరు చేయాలని కోరారు. కార్మిక శాఖ ప్రభుత్వ కార్యదర్శి హరిజవహర్‌లాల్ స్వగృహంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, కలెక్టర్ గిరీష, ఎస్పీ గంగాధర్‌రావులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో ఆరాచక పాలన నడుస్తోంది

### రాంప్రసాద్ రెడ్డి ఘాటు విమర్శ

**రాయచోటి, జూన్ 6 ప్రభాతవార్త**



రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అరాచక అసమర్థత పాలన నడుస్తుందని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఘాటుగా ప్రభుత్వాన్ని విమర్శించారు. రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీలోని మండిపల్లి భవన్ లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం జనాకర్షణ పథకాలు చేపట్టి శాశ్వత పథకాలను వదిలేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేస్తున్న యువగళం పాదయాత్ర మంగళవారం నాటికి దిగ్విజయంగా 1500 కిలోమీటర్లు పూర్తి చేసుకుందన్నారు. లోకేష్ బాబు ఈ నాలుగు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం ఎలా అంటే అభివృద్ధి చేయకుండా పోవడంతో లోకేష్ బాబు పాదయాత్ర చేపట్టి వైసీపీ తప్పులను ఎండగడుతూ యువతను ఉత్తేజపరుస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బలహీనవర్గాల ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ వారికి నేనుండా నాన్న భరోసా ఇస్తూ లోకేష్ బాబు పాదయాత్ర చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అవుతారని రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని రాంప్రసాద్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# కారు అదుపు తప్పి చెరువులో బోల్తా

### అక్కడికక్కడే వ్యక్తి మృతి

**రామాపురం, జూన్ 06ప్రభాతవార్త:**



రామాపురం మండలం హసనాపురం పంచాయతీ కొ ండవాండ్లపల్లి సమీపంలో ఉన్న చెరువు వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు టైరు పగిలి చెరువులో బోల్తా పడింది. ఈ సంఘటనలో తిరుపతి పట్టణానికి చెందిన ఇంజనీరు రమేష్ (58) అక్కడికక్కడే మృతి చెందినటు ఎల ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి పట్టణానికి చెందిన డివిజనల్ ఇంజనీరు మంగళవారం ఎపి13 ఎఎ 3217 నెంబర్ గల కారులో అన్నమయ్య జిల్లా రామాపురం మండలం హసనాపురం పంచాయతీ పప్పిరెడ్డిగారిపల్లిలో అమర్‌నాథరెడ్డి ఇంట్లో జరిగే ఓ కార్యక్రమానికి ఆయన హాజరై తిరిగి కారులో ఇంటికి వెళ్తూ ఉండగా కొండవాండ్లపల్లి చెరువు కట్ట సమీపంలోకి రాగానే కారు టైరు పగిలి కారు బోల్తా పడింది. ఈ సంఘటనలోరమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని మృతుని శవ పరీక్షకై రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేఉస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.




## రోడ్డు విస్తరణ కోసం స్థల పరిశీలన

### జెసి గణేష్ కుమార్



**కడప, జూన్ 6 ప్రభాతవార్త :**

కమలాపురం-అయ్యవారి పల్లె రోడ్డు విస్తరణలో భాగంగా భూ సేకరణ కోసం.. జేసీ జి.గణేష్ కుమార్ ఆ ప్రాంత భూములను మంగవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ.. కడప ఆర్డీవో ధర్మచంద్రా రెడ్డితో కలిసి.. కమలాపురం నుండి అయ్యవారి పల్లె వరకు రహదారికి ఇరువైపుల ప్రాంతాలను పరిశీలన చేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా.. ఈ ప్రాంత రహదారిని మరింత విస్తరించడం కోసం.. ప్రస్తుతం రహదారికి ఇరువైపులా ఉన్న భూమిని సేకరించాల్సిన అవసరం వుందని, త్వరలో భూసేకరణకు సంబంధించిన ప్రక్రియను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం మండల తహశీల్దార్లు అలీఖాన్, ఆర్ అండ్ బి అధికారులు, సంబందిత రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాడి తప్పిన వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం

### - నీరుగారుతున్న ప్రభుత్వ ఆశయం

### - సిఫార్సుల మేరకే యంత్రాలు సరఫరా.. అర్హులకు అందని పరికరాలు

**ఓబులవారిపల్లె, జూన్ 5, ప్రభాతవార్త:**

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం గాడి తప్పుతోంది. అయిన వారికి ఆకుల్లో.. కాని వారికి కంచాల్లో అన్న చందంగా తయారైంది. ఆర్‌బీకే పరిధిలో ఏర్పాటు చేసిన సిహెచ్‌సి (కమ్యూనిటీ హైరింగ్ సెంటర్) గ్రూపుల నిర్మాణంలో ప్రజలకు అవగాహన కల్పించడంలోనూ మరియు వ్యవసాయ సంబంధిత విషయాలలో తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు వారి బంధువులను చేర్చి నిజమైన లబ్ధిదారులు, రైతులకు కనీస అవగాహన లేకుండా చేసి అగ్రికల్చర్ అధికారులు తమ దొల్లతనాన్ని బయట పెట్టుకున్నారు. అదే విధంగా వ్యవసాయ యంత్రాల కొనుగోలు విషయాలలో అధికారులకు కమీషన్లు ఇచ్చే వారి బంధువులకు మాత్రమే సీహెచ్‌సీ గ్రూపుల్లో అవకాశం కల్పించాలని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. వ్యవసాయ యంత్రాలకు సంబంధించి అద్దె వివరాలు ఆయా ఆర్బీకేలలో నోటీసు బోర్డులలో ప్రదర్శించకుండా ఆ యంత్రాలకు సంబంధించిన అద్దె ఎలా తీసుకోవాలో అవగాహన కల్పించకుండా లోపాయికారి ఒప్పందంతో తమకు కమీషన్లు ఇచ్చే సీహెచ్‌సీ గ్రూప్ సభ్యుల ద్వారా అప్పనంగా ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొందరి నాయకులకు అమ్మారనే ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికే మొదట పంపిణీ ద్వారా ఇచ్చిన వ్యవసాయ యంత్రాల



పనితీరు ఏ స్థాయిలో ఉందో అసలు యంత్రాలు ఎక్కడ ఉన్నాయో ప్రజలకు అర్థం కాని ఒక ప్రశ్నగా నిలిచిపోయింది. గత ప్రభుత్వం ఎరువులను మరియు వివిధ రకాల వ్యవసాయానికి సంబంధించిన పథకాల ద్వారా మ్యూచువల్ అండర్ స్టాండింగ్‌తో ప్రజాధనాన్ని దోచుకొని తద్వారా అధికారులు కమీషన్లు దండుకోవడం కోసం తప్ప మరొకటి కాదని ప్రజలు చెవులు కొరుక్కునే విధంగా ఆరోపించుకుంటున్నారు. ఐదు మండలాల్లో అగ్రికల్చర్ అధికారుల మీద జిల్లా అధికారులు విచారణ జరిపితే కళ్ల చెదిరే అవినీతి అక్రమాలు బయట పడతాయని ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా పేదలను గుర్తించి పేద రైతులకు వ్యవసాయ పరికరాలు అందేలా చూడాలని ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులైన రైతులకు ప్రభుత్వం రాయితీ కల్పించి సబ్సిడీ రూపంలో డబ్బులు తక్కువగా కట్టించుకొని యంత్రాలు పంపిణీ చేయాలని దళిత రైతులు కోరుతున్నారు.

## వారాహి యాత్ర పోస్టర్ విడుదల

కడప, జూన్ 6 ప్రభాతవార్త :



వారాహి యాత్ర పోస్టర్‌ను జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, కడప అసెంబ్లీ ఇన్‌చార్జి సుంకర శ్రీనివాస్, రాజంపేట జనసేన నాయకులు అతికారి దినేష్‌లు పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కచాన్స్ అంటూ ప్రజలను మభ్యపెట్టి అధికా రంలోకి వచ్చిన అనంతరం ఇసుక మాఫియా, భూకబ్జాలుకు తెరలేపారన్నారు. పోలవరం పూర్తి చేయలేని జగన్ ప్రభుత్వం, జాబ్ క్యాలెండర్ విడుదలలో విఫ లం, ఉద్యోగస్తుల సమస్యల పరిష్కరించడం విఫలం, ఆత్మహత్య చేసుకున్న రైతులను విస్మరించిన ముఖ్యమంత్రి రాజంపేట జనసేన నాయకులు అతికారి దినేష్ మాట్లాడుతూ వారాహి యాత్ర ఈ నెల 14న అన్నవరం నుంచి భీమవరం వరకు యాత్ర కొనసాగుతందని ప్రతి నియోజకవర్గంలో ఒక బహిరంగ సభ ఉంటుందన్నారు. రైతులకు అండగా నిలబడ్డ పవన్‌కళ్యాణ్ సొంతనిధులతో రైతు లను ఆదుకున్న పవన్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. వారాహి యాత్ర పోస్టర్ విడుదల కార్యక్రమంలో జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంద్రా రంజిత్ కుమార్, జనసేన నాయకులు పత్తి విశ్వనధ్, మూలే శివ, గజ్జల సాయి తదితరులు

## వేరుశెనగ విత్తనకాయల పంపిణిలో వైసిపి యువనాయకులు

మదనపల్లె, జూన్ 6 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలం వలసపల్లె పంచాయితీలో మంగళవారం సర్పంచ్ జి.సరస్వతమ్మ కుమారుడు వైసిపి యువనాయకులు జి.నాగరాజరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ కింద మంజూరు చేసిన వేరుశెనగ విత్తన కాయలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో సకాలంలో రైతులకు సబ్సిడీ కింద వేరుశెనగ కాయలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులు విత్తనకాయలను సకాలంలో వారి పొలాల్లో వేసుకొని మంచి దిగుబడి పొందాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్య కర్తలు, ఆర్‌బికే ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉధృత అతిసార నియంత్రణ పక్షోత్సవాలను విజయవంతం చేయాలి

– డీపీఎంవో డా.లోకవర్ధన్

కలికిరి, జూన్ 6, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 5 నుంచి 17 వరకు అమలు చేస్తున్న ఉధృత అతిసార నియంత్రణా పక్షోత్సవాలను విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా డీపీఎంవో డాక్టర్ లోకవర్ధన్ వైద్యసిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మండలంలోని మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఆశా డే కార్య క్రమాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లలో ఆశా కార్యకర్తలు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలన్నారు. గ్రామాల్లో 5 సంవత్సరాల లోపు చిన్నారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలన్నారు. చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మేడికుర్తి వైద్యాధికారులు చిన్నరెడ్డప్ప, కావ్య గంధ, రైతు సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయం

– ఎమ్మెల్యే చింతల

కలికిరి, జూన్ 6, ప్రభాతవార్త:



రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తు న్నట్లు పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గుండ్లూరు గ్రామ పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటిం టికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కొత్తగా అమలు చేస్తున్న శాశ్వత భూ హక్కు కార్యక్రమంలో చుక్కల భూములను పట్టా భూము లుగా మార్చిన పత్రాలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర మైనార్టీ కమిషన్ ఛైర్మన్ డా.ఇక్బాల్ అహ్మద్ ఖాన్, కలికిరి మండలం వైసీపీ కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డి, కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, కలికిరి మండలం సచివాలయాల కన్వీనర్ రెడ్డప్ప, కలికిరి పంచాయతీ వార్డు మెంబర్ ఖాదర్ బాషా, తహసీల్దార్ భాగ్యలత, ఎంపీడీవో గంగయ్య, ఇరిగేషన్ ఏఈ దమరుకం, ట్రాన్స్‌కో ఏఈ ముజీబర్ రెహమాన్, వ్యవసాయాధికారిని మమతారెడ్డి పాల్గొ న్నారు. గుండ్లూరులో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమా నికి ఎస్సై ఎస్.కె.రహీముల్లా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అభివృద్ధి పథంలో తల్లెంవారిపల్లి

– అన్ని రంగాల్లో అంచెలంచెలుగా ఎదుగుతున్న గ్రామం

ఓబులవారిపల్లె, జూన్ 6, ప్రభాతవార్త:



అది అటవీ శివారు గ్రామం. అభివృద్ధికి నోచుకోని గ్రామమైనప్పటికీ చిన్న తనంలో తన అక్క రాజమ్మ ఇంట్లోనే ఉండి విద్యనభ్యసించిన గ్రామానికి విశ్వాసపాత్రుడిగా గోరంత అభిమానం చూపించిన తన బంధువులకు, గ్రామస్థులకు కొండంత అభివృద్ధి చేయించి పంచాయతీ ప్రజలలో తనదైన శైలిలో ముద్ర వేసుకొని గొప్ప వ్యక్తిగా మనసున్న మహారాజుగా కీర్తించబడుతున్నారు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సలహాదారుడు ప్రకాష్ ధనుంజయ. చిన్నతనం నుంచే సేవా దృక్పథం, మానవత్వం, పది మందిని పలకరించే అభిమతాన్ని ఉనికి తెచ్చుకొని అన్ని విధాలా అందరి వాడిలా మనలో మన్ననలను పొంది ప్రజల తలలో నాలుకయ్యాడని గ్రామస్థులు కొనియాడుతున్నారు. తల్లెంవారిపల్లి గ్రామానికి సీసీ రోడ్లు, విద్యుత్తు దీపాలు రూ.1.50కోట్ల నిధులను తెప్పించి అభివృద్ధి చేశారు. వెంకటేశ్వర స్వామి దేవాలయం మరియు విద్యుత్తు సబ్ స్టేషన్, గ్రంథాలయం తదితర ప్రజా సంక్షేమానికి ప్రజా అవసరాల కోసం కృషి చేశారు. ఆర్జేడీ విద్యాశాఖ విభాగం అధికారి కృష్ణారెడ్డి హర్షించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గురివిరెడ్డి, నారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి రామకృష్ణయ్య, నరసింహ, కొత్త నరసింహులు, పెంచలయ్య, అధికా రులు ఎంఈవో పద్మజ, ఉపాధ్యాయులు సుబ్బరాయుడు, గద్దం ఆదినారా యణరెడ్డి, అరవ సుధీర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, చిన్‌రెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణయ్య, మనోహర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, పంచా యతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ఆంజినేయస్వామి తిరుణాల

కేవి.పల్లె, జూన్ 6 ప్రభాతవార్తః



మండలంలోని వగళ్ల పంచా యతీ నారామాకులమిట్ట వద్ద వెలసిన శ్రీఆంజి నేయ స్వామి తిరుణాల మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యే కంగా అలంకరించారు. ఆలయంలో అర్చకులు ఫణీంద్రశర్మ, కష్ణ ప్రసాద్ బందంచే గణపతి పూజ, రుద్ర హోమం, నవ గ్రహ హోమం, వాస్తుహోమం, మత్యుంజయహోమం, అభిషేకం వంటి పూజలు జరిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలుతో పాటు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆంజినేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార క్రమంలో మాజీ సర్పంచిలు కష్ణమ్మ, సాధు గోపాల్‌రెడ్డి, కుప్పం, రవిచంద్రారెడ్డి, యర్రమరెడ్డి, రెడ్డిశేఖర్‌రెడ్డి, బుజ్జిరెడ్డి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

వసతి గృహాలను పరిశీలించిన ఆచార్య చింతా సుధాకర్

కడప జూన్ 6, ప్రభాతవార్త



కళాశాలలో తెరిచే నాటికి వసతి గృహాలు అన్ని సిద్ధం చేయాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకుల పతి ఆచార్య చింతా సుధాకర్ అధి కారులను ఆదేశించారు. మంగళవారం ఆయన విశ్వవిద్యాలయ ప్రాంగ ణంలో ఉన్న వసతి గృహాలను విశ్వవిద్యాలయ చీఫ్ వార్డెన్, ప్రిన్సిపల్ ఆచార్య రఘునాథరెడ్డి, కుల సచివులు ఆచార్య వై..పి వెంకటసుబ్బయ్య, ఇంజనీరింగ్ అధికారులతో కలసి సందర్శించారు. అవస రమైన చోట మరమ్మతులు చేపట్టాలని, అన్ని గదుల్లో వెలుతురు ఉండేలా లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉప కులపతి వెంట ప్రిన్సిపల్ అసిస్టెంట్ డాక్టర్ రెడ్డయ్య, ఇంజనీరింగ్ అధికారులు రాజ శేఖర్ రెడ్డి, సోమ శేఖర్ రెడ్డి, దస్తగిరి ఉన్నారు.

ఇంజనీరింగ్ అధికారులు సిబ్బందితో సమీక్ష

విశ్వవిద్యాలయం ఇంజనీర్లతో వైవియు ఉపకులపతి ఆచారి చింతా సుధాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. విశ్వవిద్యాలయంలో జరుగు తున్న అభివృద్ధి పనులు, వాటి ప్రగతి, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై సమీక్షించారు. విధి నిర్వహణలో ప్రతి బాధ్యతగా వ్యవహరించాలని, సమయపాలన పాటించాలని సూచించారు.

## డయేరియా నివారణ గృహ వైద్యంతో సాధ్యం

డాక్టర్ రమేష్‌రెడ్డి

పీలేరు, జూన్ 6ప్రభాతవార్తః



వ్యాధులు లేని సమాజం సాధ్య పడాలంటే సంపూర్ణ ఆరోగ్య సేవలు అవసర మని డాక్టర్ రమేష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తలపుల పీహెచ్‌సీ వైద్యా ధికారి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆశా డే సమీక్ష సమావేశం నిర్వ హించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజినల్ వారిగా విజంభించే ఆరోగ్య సమస్యలను అందరం సమిష్టిగా నివారణ చర్యలు తీసుకోవాలని జూన్ నెల 5వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరిగే అతిసార నియంత్రణ పక్షోత్స వం కార్యక్రమంలో భాగంగా 5 సంవత్సరాల లోపు పిల్లలు ప్రతి ఇంటిని సందర్శించి డబ్లుయహెచ్ఓ సిఫార్సు చేసిన ఓఆర్ఎస్ ద్రావణం తయారుచేయు విధానం, జింకు మాత్ర, ఓఆర్ఎస్ ద్రావణం, డయేరియా నియంత్రణకు పనిచయు విధా నానికి తీసుకోవాల్సిన చర్యలుపై ఇంటింటికి వెళ్లి అవగాహణ కల్పించి ఆరోగ్య సమస్యల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని డాక్టర్ రమేష్‌రెడ్డి, చంద్రశేఖర్ నాయక్‌లు సంయుక్తంగా తెలిపారు. కార్య క్రమంలో కొండయ్య, వెంకట సుబ్బ మ్మ, కష్ణయ్య, కుసుమ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేరుశెనగ విత్తనకాయల పంపిణిలో సర్పంచ్ అనందరెడ్డి

మదనపల్లె, జూన్ 6 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలం కోళ్ళ బైలు పంచాయితీలో మంగళవారం సర్పం చ్ ముదివేటి ఆనందరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ కింద మంజూరు చేసిన వేరుశెనగ విత్తనకాయలను రైతు లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో సకా లంలో రైతులకు సబ్సిడీ కింద వేరుశెనగ కాయలను పంపిణీ చేయడం జరిగిం దన్నారు. రైతులు విత్తనకాయలను సకాలంలో వారి పొలాల్లో వేసుకొని మంచి దిగుబడి పొందాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మిదేవి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఆర్‌బికే ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలి

– రేపన చౌడేశ్వర

తంబళ్లపల్లె, జూన్ 6, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మరిన్ని పుట్టిన రోజులు చేసుకొని సుఖ శాంతులతో ఉండాలని మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర ఆకాంక్షించారు. మంగళ వా రం సాయంత్రం ఎంపీ డీవో కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చేస్తున్న నిరంతర సేవలు అభినంద నీయమని కొనియాడారు. తంబళ్లపల్లె సమస్యల పరిష్కారానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల సహకారంతో ఎంతో అభివృద్ధి చేశారని మరింత అభివృద్ధి కోసం వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శక్తివంచన లేకుండా మరో మారు ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. మండలం లో చరిత్రలో జరగని పనులు చేసి ఎమ్మెల్యే గుర్తింపు పొందినట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, మల్లయ్య, కొండ ఛైర్మన్, కేఆర్ మల్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, కోటి రెడ్డి, ఏటిగడ్డపల్లి వెంకట స్వామి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ కల్పించాలని లోకేష్‌కు వినతి

రాయలసీమ మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తస్లీం, లక్ష్మీదేవి

కడప వైద్యవిభాగం, జూన్ 6, ప్రభాతవార్త:



రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరవైందని మహిళలన్నా దళితులన్నా లెక్కే లేదని ఆ కారణం చేతనే మహి ళలపై దళితులపై హత్యలు, అత్యా చారాలు దాడులు, గౌర్జన్యాలు అధికమయ్యాయని వాటిని నివారిం చాలని యువగళం పాద యాత్రలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం ను రాయలసీమ మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్వులు తస్లీం, లక్ష్మీదేవి సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం లో మహిళల పరిస్థితి కేవలం ఓటు బ్యాంకు కోసమే వినియోగించుకుంటున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇచ్చినట్లు, పేద ముస్లిం మైనార్టీ వారికి కూడా ఉచిత కరెంటును అందించాలని ప్రస్తుతం కరెంటు అధిక ధరల నుంచి ప్రజలను రక్షించాలని గ్యాస్ ధరలను కూడా తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి అదనంగా రూ.500 మరో మూడు సిలిండర్లు అందించాలని వారు కోరారు.

## కాపు సంఘం నాయకులకు పరామర్శ

పులివెందుల, జూన్ 6, ప్రభాతవార్త :



సోమవారం అర్ధరాత్రి జరిగిన ప్రమా ద సంఘటనలో గాయపడిన కాపు సంఘం నాయకులను పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధర్‌రెడ్డిలు పరామర్శించారు. వివరాల్లోకి వెళ్తే.. సోమవారం అర్ధరాత్రి తాడిపత్రి నుండి పులివెందులకు తిరుగు ప్రయాణంలో దొండ్లవాగు సత్రం వద్ద ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో స్కార్పియో వాహ నం మూడు పల్టీలు కొట్టిన దుర్ఘటనలో కాపు నాయకులు గూడూరు గురు ప్రసాద్, ఐటీఐ ఆంజనేయులు, సాగర్‌బాబు, కృష్ణయ్య, తదితరులు స్వల్పంగా గాయపడి గంగిరెడ్డి ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరారు. వీరిని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డిలు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు రవి, సర్వేశ్వర్, హరి, బ్యాటరీ ప్రసాద్, ఓంప్రకాష్, సిద్దయ్య, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## భర్త చనిపోయిన కోడలిని మామ పోషించాలి

– హిందూ లా

బద్వేలు లీగల్, జూన్ 06 ప్రభాతవార్త :

హిందూ దత్తత మనోవర్తి చట్టం 1956 సెక్షన్–19 ప్రకారం వివాహితుడైన కుమారుడు మరణించినపుడు కోడలిని ఆమె మామ పోషించి తీరాలంటూ ప్రారంభించబడిన ఈ సెక్షన్ అనేక షరతులు విధించి చివరకు మామ బాధ్యతను నామావశిష్టం చేసింది. కోడలికి ఆస్థి గానీ లేక ఆదాయం గానీ లేనపుడు, ఒకవేళ ఉన్నా ఆమె పోషణకు చాలనట్లయితే ఆ మేరకు మాత్రమే మామ బాధ్యత అంటూ మొదటి షరతును ఈ సెక్షన్ విధించినది. భర్తకు ఏదైనా ఆస్థి ఉంటే కోడలిని పోషించవలసిన బాధ్యత మామకి ఉండదు. ఆ తరువాత ఆమె తల్లి దండ్రులదే బాధ్యత. అది కూడా సాధ్యం కానపుడు మాత్రమే విదవరాలైన కోడలి ని మామ పోషించవలసి ఉంటుంది. ఇన్ని పరిస్థితులను అధిగమించిన ఉమ్మడి కుటుంబపు ఆస్థి అంతా మామ ఆధీనంలో ఉండి కోడలు తన వాటాను తీసుకొన ని సందర్భములలోనే ఆమెను మామ పోషించవలసి ఉంటుంది. చాలా సందర్బా లలో కోడలిని పోషించవలసిన బాధ్యత సాధారణంగా మామకు ఉండదు. విదవరాలైన కోడలిని పోషించవలసిన బాధ్యత కూడా ప్రాథమికంగా మామకు ఉండదు. విదవరాలైన కోడలు తన పోషణను తాను చూచుకోవలసినదే. భర్త కు స్వార్జితమైన ఆస్థి ఉంటేనూ, తల్లిదండ్రుల నుండి ఆస్థి సంక్రమించి నట్ల యితే నూ ఆమెకు పిల్లలు ఉంటేనూ ఆమెను పోషించవలసి ఉంటుంది. ఈ మార్గా లన్నీ లేకపోతే ఆమెను పోషించే వారెవరూ లేనప్పుడున్నూ తనకు తాను పోషిం చుకోలేకపోయిన సందర్బాలలో మాత్రమే ఆమెను మామ పోషించవలసి ఉంటుం ది. అది కూడా తన కుమారునికి హక్కు ఉన్న ఉమ్మడి కుటుంబ ఆస్థి ఆధీనంలో ఉన్నపుడు మాత్రమే తన భర్త చనిపోయిన తరువాత వాటాను కోరుతూ మామపై దావా దాఖలు చేయవచ్చు. దాఖలు చేయకుండా కేవలం మనోవర్తినే కోరుతూ కూడా మామపై దాఖలు చేయవచ్చు. దాఖలు చేసి అవిభక్త కుటుంబంలో చని పోయిన తన భర్త వాటాను భార్య పొందినట్లయితే ఆమెను పోషించవలసిన బాధ్యత మామకు ఏమాత్రము

## కొండలరావును వెంటనే అరెస్ట్ చేయాలి

పుల్లంపేట, జూన్ 6 ప్రభాతవార్త

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం రాయవారిపల్లె గ్రామ అంగన్వాడి వర్కర్ అనుమాయ మ్మను ట్రాక్టర్‌తో గుద్ది చంపిన కొండలరావును వెంటనే అరెస్ట్ చేయాలని అన్నమయ్య జిల్లా అంగ న్వాడి వర్కర్, హెల్పర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సిద్దవటం శ్రీలక్ష్మీ డిమాండ్ చేశారు. అనుమాయమ్మ అంగన్వాడి సెంటర్‌కు వెళ్లి ఊర్లో 4 రోజుల నుంచి మంచినీరు ప్లాంట్ చెడిపోవడంతో ఆయా వంట చేస్తుందని తను మంచి నీరు తీసుకురావడానికి బాటిల్స్ తీసుకొని బయటకు వచ్చిన సందర్భంలో కొండల రావు ట్రాక్టర్‌తో గుద్ది అతి దారుణంగా చంపి వేయడం జరిగిందని ఆమె అన్నారు. ఇటువంటి రాక్షసున్ని వెంటనే అరెస్ట్ చేసి అనుమాయమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అను మాయమ్మకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, వారిలో ఒకరు చదువుతుండగా ఇంకొకరు ఉద్యోగ వేటలో ఉన్నారని, ఆ కుటుంబానికి ఆమె ఆధారమని, ఆమెను చంపడం చాలా దారుణమని శ్రీలక్ష్మీ పేర్కొన్నారు. అనుమాయమ్మ కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలని కూడా ఆమె డిమాండ్ చేశారు. ఆమె మృతిపట్ల శ్రీలక్ష్మీ సానుభూతి వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమాయమ్మ కుటుంబానికి 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కూడా అన్నమయ్య జిల్లా అంగన్వాడి వర్కర్‌లు, హెల్పర్ల యూనియన్ తరపున డిమాండ్ చేస్తున్నట్లు సిద్దవటం శ్రీలక్ష్మీ పేర్కొనా న్నరు.

## వారాహి యాత్రకు సంపూర్ణ మద్ధతు

రైల్వేకోడూరు రూరల్, జూన్ 6 ప్రభాతవార్త

రాష్ట్రంలోని జనసేన నాయకుడు పవన్‌కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్రకు సంపూర్ణ మద్ధతు ఇస్తున్నామని రైల్వేకోడూరుకు చెందిన మర్రెడ్డి ప్రసాద్, పొందేటి వెంకటరమణలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యా లయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుతున్నారని, ముఖ్యంగా జనసేన కట్టుదిట్టంగా ఎన్నికల్లో ప్రతాపాన్ని చూపిస్తారని వారు అన్నారు. అదేవిధంగా పవన్‌కళ్యాణ్‌కు సంపూర్ణ మద్ధతు ప్రకటించి వారాహి యాత్రను స్వాగతిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాది కుమార్, అంకిశెట్టి మణి, అనంతరాయలు, నగిరిపాటి మహేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిమిషం నిబంధనతో విధులు నిర్వహించే అరుదైన గురువు దాదాపీర్

పోరుమామిళ్ల రూరల్ జూన్ 6, ప్రభాతవార్త



నిమిషం నిబంధనతో విధులు నిర్వహించే అరుదైన గురువు రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ అని పోరుమామిల్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ అన్నారు. మంగళవారం పోరుమామిల్లలోని గ్రంథాలయంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపులో దాదా పీర్ ను సర్పంచ్ చేతులమీదుగా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో యనమల సుధాకర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఒక్క నిమిషం ఆలస్యంగా వెళ్లిన లేదా ఒక్క నిమి షం ముందుగా ఇంటికి వెళ్లిన ఆరోజు జీతం పాఠశాలకే చెల్లించే విధంగా నిబం ధన విధించుకొని విధులు నిర్వహించే ఒకే ఒక్కడు దాదా పీర్ అని కొనియాడారు. గత నెల రోజులుగా వేసవి సెలవులు అయినప్పటికీ ప్రతిరోజు గ్రంథాలయానికి హాజరవుతూవిజయ వంతంగా నిర్వహించడంలో దాదాపీర్ కృషి ప్రశంసనీయ మన్నారు. దాదా పీర్ లాంటి వ్యక్తి పోరుమామిల్ల మేజర్ గ్రామ పంచాయతీలో ఉండడం తనకు ఎంతో గర్వంగా ఉందని యనమల సుధాకర్ అన్నారు. గ్రంధా లయఅభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తానని ఆయన అన్నారు. అనంతరం సర్పంచ్ యనమల సుధాకర్ ,అంజుమన్ కమిటీ అధ్యక్షులు రాజీవ్ బాషా కార్యదర్శి కైజర్ బాష,గ్రంథాలయ అధికారి ఆఫ్రిది విద్యార్థుల చేతుల మీదుగా దాదా పీర్ ను ఘనంగా సన్మానించారు తనను సన్మానించిన ప్రతి ఒక్కరికి దాదా పీర్ కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో జెవివి సభ్యులు మహమ్మద్ యాసీన్ ఖాసీం వల్లి పాఠకులు ఖదీర్ బాష, సుహానా,మోక్షిత తదితరులు పాల్గొన్నారు.

## జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది జన్మదిన వేడుకలు



బద్వేలు అర్బన్, జూన్ 06 ప్రభాతవార్త :

జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో ఆవులేటి శేఖర్ రాయల్, వి.వి.రమణల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. వేసవిలో మండుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద సుమారు 300 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని సీనియర్ ఉపాధ్యా యులు మానుగుంట రవి శంకర్, అమ్మ డ్రైవింగ్ స్కూల్ అధినేత కాల్వ నాగరాజు, ఏపియుడబ్ల్యుజే అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్, ముచ్చర్ల ప్రవీణ్ కుమార్‌ల చేతుల మీదుగా మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టి, అనంతరం హైపర్ ఆదికి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వారు ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో సంతోషంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉరిమి నాగేంద్ర, అనుమలశెటి ట సిద్దయ్య, కనమర్లపూటి నాగేంద్ర, సుబ్రమణ్యంతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కీర్తి నిన్ను ఆదుకునేవారెవరు తల్లీ..

– తల్లి కువైట్‌లో, మంచానపడ్డ కుమార్తె

– దాతలారా ఆదుకోండి..

బి.కొత్తకోట, జూన్ 6, ప్రభాతవార్త:



ఓ బాలిక చిన్న వయసులోనే లివర్ పాడైపోయి ఆర్థిక స్తోమత లేక తల్లి కువైట్‌కు వెళ్లి కుమార్తెను ఎవరైనా కాపాడే దాతల కోసం ఎదురుచూస్తున్న దయ నీయమైన సంఘన బి.కొత్తకోట మండ లంలో వెలుగు చూసింది. బి.కొత్త కోట మండలం బీరంగికి చెందిన శ్రీనాథ్, అరుణలది ఓ నిరుపేద కుటుంబం. వీరికి ముగ్గురు సంతానం. కీర్తి, దీప్తి, తరుణ్‌లు ఉన్నారు. కూలీతో జీవనం సాగించే వారు. పిల్లలు చిన్న వయసులో ఉన్నప్పుడే గత పది సంవత్సరాల క్రితం శ్రీనాథ్ అనారోగ్యంతో మృతి చెందాడు. శ్రీనాథ్ మృతితో భార్య అరుణ శోకసంద్రంలో మునిగిపోయారు. పుట్టెడు దు:ఖంతో అరుణ ఆత్మధైర్యంతో కూలి పనులు చేసుకొని పిల్లలను పోషించేది. పిల్లల భవిష్యత్ దృష్ట్య ఏడాది కిందట కువైట్‌కు వెళ్లడానికి సిద్ధమైంది. పెద్ద కుమార్తె కీర్తిని కురబలకోట కస్తూర్బా గురుకుల పాఠశాలలో 9వ తరగతిలో చేర్పించింది. దీప్తి తరుణ్‌లను తన తల్లి రమణమ్మ వద్ద వదిలింది. అప్పులు చేసి కువైట్‌లో పనికి వెళ్లింది. 20 రోజుల క్రితం అరుణ పెద్ద కుమార్తె కీర్తి అస్వస్థతకు గురికావడంతో అవ్వ రమణమ్మ చెంతకు చేరింది. స్థానికంగా ఇంట్లో నగా నట్రా అమ్మడంతో పాటు అప్పులు చేసి చికిత్స చేయించినా ఫలితం లేకపోవడంతో మెరుగైన వైద్యం మదనపల్లె, తిరుపతి తరలించి చికిత్సలు చేయించారు. డాక్టర్లు అన్ని వైద్య పరీక్షలు నిర్వ హించి కీర్తికి లివర్ పాడైనట్లు గుర్తించి చికిత్స కోసం భారీగా ఖర్చు అవుతుందని తెలిపారు. అయినా రమణమ్మ కుటుంబ సభ్యులతో పాటు కువైట్ నుంచి తల్లి కోరిక మేరకు సుమారు రూ.4లక్షలకు పైగా అప్పులు చేసి చికిత్సలు చేయిం చారు. అయినా ఫలితం లేక లివర్ ఆపరేషన్ తప్పక చేయాల్సి ఉందని డాక్టర్లు చెప్పడంతో ఆ నిరుపేద కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. కీర్తికి ఆపరేషన్ చేయా లంటే లక్షల్లో ఖర్చు అవుతుందని ఆ బాలికను ఎలా కాపాడు కోవాలా అని ఆందో ళన చెందుతున్నారు. మరో వైపు కువైట్‌లోని తల్లి తన బిడ్డ కీర్తి మంచానపడ్డ పరిస్థితి విని చేసిన అప్పులు గుర్తుకు వచ్చి అక్కడ నుంచి రాలేక నా బిడ్డను ఆదుకునే వారే లేరా భగవంతుడా అని కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. మనసున్న మారాజులు దయ తలచి ఆ నిరుపేద కుటుంబంలోని కీర్తి ప్రాణాలను కాపాడడానికి ఆర్థిక సాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడు కుంటున్నారు. ప్రభుత్వం సైతం కీర్తి పరిస్థితిపై స్పందించి ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కీర్తిని ఆదుకోవాలనే దాతలు 7349350282, 9052212113 నంబర్లను సంప్రదించాలని ఆ నిరుపేద కుటుంబ కోరుతోంది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బి.కొత్తకోట, జూన్ 6, ప్రభాతవార్త:

తన ద్విచక్ర వాహనాన్ని అదుపు చేయలేక ఓ కారును ఢీకొని ప్రమాదానికి గురై మృత్యువాత పడ్డ సంఘటన బి.కొత్తకోట మండలంలో వెలుగు చూసింది. ఎస్సై రామ్మోహన్ వివరాల మేరకు పెద్ద తిప్పసముద్రం మండలం బూర్లపల్లికి చెందిన బయ్యారెడ్డి(52) తన ద్విచక్ర వాహనంలో బి.కొత్తకోటకు బయలుదేరాడు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో మల్లెల క్రాస్ వద్ద బయ్యారెడ్డి తన ద్విచక్ర వాహనాన్ని అదుపు చేయలేక బెంగళూరు వైపు వెళ్తున్న కారును బలంగా ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో భయ్యారెడ్డి తలకు బలమైన గాయాలు తగిలాయి. అతనిని హుటాహుటిన చికిత్స నిమిత్తం బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స చేసిన డాక్టర్లు పరిస్థితి విషమంగా ఉందని వెంటనే మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించాలని సూచించారు. బయ్యారెడ్డిని మెరుగైన చికిత్సల కోసం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ విషయమై బయ్యారెడ్డి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ విలేకరులకు తెలిపారు.

## 10, 11, 12వ తేదీల్లో బ్రహ్మంగారిమఠంలో సిపిఐ శిక్షణా తరగతులు

పోరుమామిళ్ళ రూరల్, జూన్ 06ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే శిక్షణ తరగతులకు పార్టీ ప్రజాసంఘాల బాధ్యుతలు తప్పక హాజరు కావాలని సిపిఐ మండల, పట్టణ కార్యదర్శులు రవికుమార్, పిడుగుమస్తాన్‌లు, కార్మిక ప్రజా సంఘాల నాయకులు మంగళవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కరువు, వలసలు రైతుల ఆత్మహ త్యలు, విముక్తికై కేంద్రంలో, రా ష్ట్రంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై చర్చించుటకై వేదిక శిక్షణ తరగతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ, చెన్నయ్య, నాయకులు శ్రీనివాసులు, చంద్ర, వెంకటేశ్వర్లు, మోహన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై లోకేష్ అసత్య ప్రచారాలు

కమలాపురం, జూన్ 6, ప్రభాతవార్త:



కడప జిల్లాలో యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్న నారా లోకేష్ జిల్లాలోని వైసీపీ ఎమ్మెల్యేలను పనిగట్టుకొని విమర్శలు చేయడం ఏటని కమలాపురం నగర పంచాయతీ వైస్ ఛైర్మన్ మహ్మద్ సాదిక్, మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎన్‌సీ పుల్లారెడ్డిలు అన్నారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం కమలాపురం నియోజకవర్గం చెన్నూరు మండలంలో జరిగిన యువగళం పాదయాత్రలోనూ ఎమ్మెల్యే రవి రెడ్డిని విమర్శించడం సరికాదన్నారు. అదే విధంగా బహిరంగ సభలో భూ బ కాసురులు అంటూ విమర్శించడం సరికాదన్నారు. యువగళం పాదయాత్ర అంటే ప్రజా సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం చెప్పాలే కాని విమర్శలు చేయడం ఏమిటన్నారు. జిల్లాలోని జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కమలాపురం నియోజ కవర్గాల్లో ఆ ఎమ్మెల్యేలను విమర్శించడమే పనిగా పెట్టుకోవడం జరిగిందన్నారు. నారా లోకేష్ విమర్శించిన విషయంఐ తిరిగి ఆ నాయకులు మాట్లాడితే చెప్పలేక పోతున్నాడన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారన్నారు. నాయకులను యువగళంలో విమర్శించడం కాద ని ప్రజా సమస్యలను వినాలంటూ హితవు పలికారు. ఆయన చేసినవన్నీ అసత్య ఆరోపణలని కొట్టిపారేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, ఆర్వీఎన్ఆర్ మస్తానయ్య, విశ్వనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బీఐ మేనేజర్‌గా లక్ష్మీనారాయణ

కమలాపురం, జూన్ 6, ప్రభాతవార్త:



కమలాపురం ఎస్‌బీఐ బ్యాంక్ నూతన బ్రాంచ్ మేనేజరుగా కె.లక్ష్మీనారాయణ బాధ్యతలు చేపట్టారు. ఈయన ముంబై నుంచి ఇక్కడికి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే తమ శాఖ ప్రధాన ఉద్దేశమన్నారు.

## తప్పిన బాబులు తల్లిదండ్రులకు అప్పగింత

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 6, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు త్రీ టౌన్ పోలీసు స్టేషన్ సీఐ టి.నారాయణ యాదవ్ పిల్లవాడి కుటుంబ సభ్యులకు అప్ప గించారు. పిల్లవారు తప్పిపోయిన విషయాన్ని తెలిపిన వెంటనే స్పందించిన ఆయన పిల్లవాడి ఆచూకి కనుగొని అంతేకాకుండా పిల్లవాడిని బుజ్జగించి లాలిం చారు. ప్రొద్దుటూరు త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న డబ్ల్యూపీసీ శివకుమారికి పిల్లవాడి తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి


మదనపల్లె, జూన్ 6 ప్రభాతవార్త :

ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గంగాధర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆశాడే సందర్భంగా పలు యుపిహెచ్‌సి, పిహెచ్‌సిల్లోని ఆశా కార్యకర్తలతో ఏఐటియుసి పట్టణ కార్యదర్శి దేవ మాట్లాడుతూ కార్యకర్తల నుంచి వెచ్చిచాకిరి చేయించుకొంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలిపారు. వీరికి కనీస వేతనం రూ.26వేలుఅమలు చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వంలో ఏ ఉద్యోగికి భద్రత కరువైందని, ప్రతి నెలా మొదటివారంలోనే వేతనాలు ఇవ్వాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీకి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు, ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు ధనలక్ష్మి, కల్పన, కుమారి, కమల, విమలాంజన, క్రిష్ణ, ఎ.కుమారి, వేణి, లక్ష్మిభవాని, రుక్మిణి పాల్గొన్నారు.

## మదనపల్లెలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పాలి

### జనసేనపార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి


మదనపల్లె, జూన్ 6 ప్రభాతవార్త :

మదనపల్లెలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్‌ను నెలకొల్పాలని జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి డిమాండ్ చేశారు. మంగళవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో టమెటా మార్కెట్‌యార్డు ఎదురుగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ వేల టన్నుల క్రయవిక్రయాలు జరిగే మదనపల్లె ప్రాంతంలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పాలని ఏన్నో ఏళ్ళుగా ప్రతిపాదనలో ఉందన్నారు. ఇలాంటి మార్కెట్‌యార్డు కాదని ప్రాసెసింగ్ యూనిట్‌ను కర్నూల్‌జిల్లా పాపిలికి తరలించడం వైసిపి ప్రభుత్వానికి తగదన్నారు. ఆసియాలోనే అతిపెద్ద టమోటా మార్కెట్‌గా పేరుపొందిన మదనపల్లెకు వైఎస్ఆర్‌సిపి స్వప్రయోజనాల కోసం ఫుడ్ ప్రాసెసింగ్‌యూనిట్‌ను దారి మళ్ళించడం సమంజసంగా లేదన్నారు. టమోటా మార్కెట్‌యార్డులో వేలకోట్ల రుపాయల వ్యాపార లావాదేవీలు జరిగే మదనపల్లెను వదిలివేసి ఎక్కడో ఉన్న పాపిలికి తరలించడం సరికాదని ఆందో ళన వ్యక్తం చేశారు. వైసిపి ఎమ్మెల్యే, ఎంపి, మంత్రి అందరూ కలసి టమోటా మార్కెట్‌యార్డులో ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్, రాష్ట్ర చేనేత విభాగ నాయకులు అడపా సురేంద్ర, ఐటి విభాగ నాయకులు జగదీష్, మదనపల్లె రూరల్ అధ్యక్షులు గ్రానైట్‌బాబు, రెడ్డమ్మ, సనాఉల్లా, గౌతంరెడ్డి, శేఖర్, నవాజ్, రాజారెడ్డి, అఖిల్, ఉమా పాల్గొన్నారు.

## వేరుశెనగ విత్తనకాయల పంపిణిలో సర్పంచ్ మహేష్‌బాబు

మదనపల్లె, జూన్ 6 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలం కొత్త వారి పల్లె పంచాయితీలో మంగళవారం సర్పంచ్ మహేష్‌బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ కింద మంజూరు చేసిన వేరుశెనగ విత్తనకాయలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్‌రెడ్డి చొరవతో సకాలంలో రైతులకు సబ్సిడీ కింద వేరుశెనగ కాయలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులు విత్తనకాయలను సకాలంలో వారి పొలాల్లో వేసుకొని మంచి దిగుబడి పొందాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి రెడ్డిరాణి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాగరాజరెడ్డి

మదనపల్లె, జూన్ 6 ప్రభాతవార్త :



తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నియోజక వర్గ వ్యాప్తంగా వైఎస్ఆర్‌సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కార్యకర్తలు టపాకాయలు పేల్చి, కేక్‌కటింగ్ చేసి స్వీట్లు పంచి పెట్టుకొన్నారు. మదనపల్లె రూరల్ మండలం వలస పల్లె వైసిపి యువ నాయకులు నాగరాజరెడ్డి ఆధ్వర్యంలో ద్వారకనాథ్‌రెడ్డికి పుష్ప గుచ్చం ఇచ్చి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు సుబ్బ నాయుడు పాల్గొన్నారు.

## గురుప్రసాద్‌కు మథర్‌థేరిసా మెమోరియల్ నేషనల్ అవార్డు

### గవర్నర్ చేతుల మీదుగా ప్రధానం


మదనపల్లెక్రైం, జూన్ 6 ప్రభాతవార్త:

మదనపల్లె పట్టణంలోని శ్రీ జ్ఞానాం బీమ్నిజిభిక విద్యాసంస్థల కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్‌కు మదర్‌థేరిసా మెమోరియల్ నేష నల్ అవార్డు అందుకొన్నారు. కర్నాటక రాజ ధాని బెంగుళూరులో ప్రెస్‌కౌన్సి ల్‌ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆంధ్రరాష్ట్ర గవర్నర్ జస్టిస్ నజీర్ అహ్మద్ చేతుల మీదుగా రాటకొండ గురుప్రసాద్‌కు ఈ అవార్డు ప్రధానం చేశారు. విద్యా,సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన చూపిన చొరవ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో గురుప్రసాద్ చేసిన కృషికి ఈ అవార్డు అందినట్లు పేర్కొన్నారు. ఈ అవార్డు అందించడంతో పాటు ఆయనను గవర్నర్ అభినందించారు.

# సూరీడు...చుర..చుర..!

### – రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రత

### – ఉదయం 10గంటలు దాటితే ఎండ తీవ్రరూపం

రామసముద్రం, జూన్ 6 ప్రభాతవార్త



రామసముద్రం మండలంలో భానుడు రోజు రోజుకు విజృంభిస్తున్నాడు. ప్రజలు ఎండకు అల్లాడిపోతున్నారు. ఉదయం 10గంటలు దాటితే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. సూర్యుడు మధ్యాహ్నానికి హారెత్తిస్తు న్నాడు. దీనికి తోడు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వచ్చేందుకు ఇష్టపడడం లేదు. గత రెండు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 డిగ్రీల మేర పెరగవచ్చునని వాతావరణ కేంద్రం అధికారులు పేర్కొంటున్నారు. రాత్రి ఉష్ణోగ్రతలు పెరగడంతో ఉక్కపోత చాలా వరకు మొదలైంది. గత వారం కంటే ఎండలు ఈ వారం అధికంగా ఉన్నాయి. జూన్ నెలంతా పరిస్తితి ఏమిటోనని జనం జంకుతున్నారు. వారంరోజులుగా ఎండలు తీవ్ర స్థాయికి చేరుకోవడంతో వడదెబ్బకు పండుటాకులు, చిన్నపిల్లలు గురవు తున్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఎండ పెరగడం ప్రారంభం కావడం, ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఎండతీవ్రత నుంచి బయట పడవచ్చని సూచిస్తున్నారు. ఎండ వేడిమికి పట్టణంలోని ప్రజలు బయటకు రావాలంటే జంకుతున్నారు. ఏది ఏమైనా ఈ ఉష్ణోగ్రతల వేడి నుంచి ఇంకా 45రోజులు పాటు భరించాల్సిందేనని నిపుణులు చెబుతు న్నారు. ఎండకు అధికంగా తిరిగినా వడదెబ్బ వస్తుందని తెలిపారు. ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది. రోజూ ఒక వ్యక్తి ఐదులీటర్లు నీటిని తాగాలి. చిన్న పిల్లలకు, వృద్దులకు గంటగంటకు తాగునీటిని అందించాలి. ఎక్కువగా ఆహా రంలో నీటిని తీసుకోవాలి, ద్రవపదర్థాలే ఆహరంగా తీసుకోవాలి. తలకు ఎండ తగలకుండా క్యాప్ లేదా గొడుగును వాడాలి. తలనొప్పి, తల తిరగడం, వాంతులు వంటి లక్షణాలుంటే వెంటనే సమీప వైద్యున్ని సంప్రదించాలి, ఓఆర్ఎస్ ప్యాకెట్లను వాడాలి, ఎండ తీవ్రతను రక్షణ పొందేందుకు ప్రయత్నం చేయాలి.

## వేరుశెనగ కాయలు పంపిణీ చేసిన సర్పంచ్


రామసముద్రం, జూన్ 6 ప్రభాతవార్త:

మండలంలోని పలు పంచాయితీలో వేరుశెనగ విత్తన కాయలను పంపిణీ చేశా రు. ఉలపాడు పంచాయితీఆలో సర్పంచ్ రత్నమ్మ, బిసి నాయకులు తిమ్మయ్య, రవి, రెడ్డివీరేగౌడు, పెద్దకురప్పల్లె పంచాయితీఆలో సర్పంచ్ రెడ్డప్ప నాయుడు, ఉపసర్పంచ్ దొరబాబు, సర్దార్‌బాషా రైతులకు పంపిణీ చేశారు.

## మిట్స్ విద్యార్థులకు సూసైడ్‌పై అవగాహన సదస్సు

కురబలకోట, జూన్ 6 ప్రభాతవార్త:



కురబలకోట మండలం అంగళ్ళుకు సమీపాన ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని బిటెక్ మొదటి సంవత్సరం చదివే విద్యార్థులకు ఆంటీ సూసైడ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అతిధిగా ప్రముఖ మోటివేషినల్ స్పీకర్స్ సుధాకర్‌రెడ్డి, రామూర్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మహత మహపాపం అని తెలిపారు. ఓడిపోవడం తప్పు కాదు అని అది విజయానికి మెట్టు మాత్రమే నని ప్రతి విద్యార్థి గుర్తించుకోవాలన్నారు. కొందరు వ్యక్తిగత మానసిక రోదనలతో తనవు చాలిస్తున్నారని అయితే బతికి సాధించుకోవాలని, ఆత్మహత్యతో ఎలాంటి ప్రయోజనాలు లేకపోగా ఎన్నో ఆశలు మీ మీద ఉంచుకొన్న వారి జీవితాలను అంధకారంలోకి నెడుతుందన్నారు. రామ్మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఎడ్యుకేషన్‌పై ఆసక్తితో చదవాలని, తల్లిదండ్రులు వారి పిల్లలపై ఉన్న మమకారంతో పాటు వారిని సరైన బాటలో నడిచేలా చూసుకోవాలని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసై ఎంతో మంది జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, అసోసియేట్ డీన్ డాక్టర్ తులసీరామ్‌నాయుడు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరుకు రూ.3500కోట్లు నిధులు తెచ్చిన ఎమ్మెల్యే రాచమల్లు

### మున్సిపల్ వైస్‌చైర్మన్ పాతకోట బంగారురెడ్డి

ప్రొద్దుటూరు జూన్ 6, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజక వర్గంలో సంక్షేమం ఒకవైపు అభివృద్ధి పరుగులు పెట్టించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నుండి గత నాలుగేళ్లలో 3500 కోట్లు నిధులు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డిదే అని మున్సిపల్ వైస్ చైర్మన్ పాత కోట బంగారు మునిరెడ్డి తెలిపారు. మంగళవారం నాలుగవ వార్డులో 22 లక్షల అంచనా వ్యయంతో కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డిలతో కలిసి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో ఇప్ప టికే 1043 అభివృద్ధి పనులకు భూమి పూజ చేశామని అరకొర పనులు తప్ప మొత్తం పనులు పూర్తయినట్లు తెలిపారు. ఇటీవల టిడిపి నేత నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో మూడు లక్షల రోడ్డు కూడా వేయలేదన్న టిడిపి నాయకుల వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే రాచమల్లు రెండు సెంట్లు స్థలం ఇస్తానని మోసం చేశా రన్న విమర్శలను ఆయన తిప్పి కొట్టారు. టిడిపి మహిళా నేత మోసం చేసిన 300 మంది డ్వాక్రా మహిళల సొమ్ము 30 లక్షల రూపాయలను చెల్లిస్తానని చెప్పిన నిన్ను ఏమనాలో స్పష్టం చేయాలన్నారు. నాలుగో వార్డ్ కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో మూడు లక్షల రూపాయల అభివృద్ధి పనులు జరగలేదన్న లోకేష్ వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు కేవలం తన వార్డులో ఇప్పటికే 17 నుండి 20 కోట్ల వరకు శ్రీకారం చుట్టామని తెలిపారు. లోకేష్ పాదయాత్రలో శివాలయం సాక్షిగా అసత్యాలు పలకడం సరికాదన్నారు లోకేష్ పాదయాత్రలో టిడిపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేసే నీళ్లలో కూడా కల్తీ చేసే సంస్కారం ఉన్న ప్రవీణ్ ఎమ్మెల్యేను విమర్శించడమా అని ప్రశ్నించారు చివరకు గాలిని కూడా కల్తీ చేసే సామర్థ్యం ప్రవీణ్ ఉందని ఎద్దేవా చేశారు. సమావేశంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి వైసీపీ నాయకులు రాయపరెడ్డి సుధాకర్ మాదిగ పుల్లారెడ్డి, కేకే లు పాల్గొన్నారు.

## ఉధృత అతిసార నియంత్రణపై అవగాహన

ప్రొద్దుటూరుఅర్బన్ జూన్ 6, ప్రభాతవార్త

ఉధృత అతి సార నియంత్రణ పక్షోత్స వాల బాగంగా నేడు వైఎంఆర్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు అవగాహన సమావేశం జరిగినది. ఈ సమావేశంలో వైరాను కారి దె చావని సునీల్ కుమార్ మాట్లుడుతు ఈనెల 5వ తేదీ నుండి 17వ తేదీవరకు పక్షవాలు జరుపుకొంటున్నాము ఈ కారనక్ర మంలో పుట్టిన బిడ్డ నుండి 5 సం?రాల లోపు చి డయారియా .. దానివల్ల సంభవించే మరణాలను పూర్తిగా అరికట్ట డాల న్నారు లకు మన లక్ష్యం అన్నారు. అందుకు ప్రతి ఆవస్యకారినకర్త, ఆశా సమిష్టి కృషిచేయాలన్నారు. అలాగే 0.5 సంరాలలగపు పిల్లలున్న ప్రతిఇంటికి పాకెట్స్ ఇవ్వాలన్నారు. (ఇంటెన్సిఫైడ్ డయేరియా కంట్రోల్ పార్ట్) పై ప్రతి ఇంటిలో అవగాహన పొందించాలన్నారు. ఇంటిలో తయారు చేసే విదానం, డయేరియా వచ్చిన పిల్లలను ఎక్కడికి తీసుకెళ్లాలి అని అవగాహన కల్పించడమైనది. అనంతరం 4కాలనీ పురవీధుల్లో ర్యాల్ తిరగడం జరిగినది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ సూర్వారెడ్డి, వార్శిల్త్ సీక్రెటరీలు, ఆశాలు, సిబ్బంది తదితరులు పాల్గన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం తనకు గౌరవాన్ని పెంచింది

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు జూన్ 6, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం తనకు ఎంతో గౌరవం పెంచిందని ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కార బాధ్యతలు గుర్తు చేసిన గొప్ప కార్యక్రమంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అభివర్ణించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల ముందుకు వెళ్లి అనేక సమస్యలను తెలుసుకునే అదృష్టం కలిగించి పరిష్కార బాధ్యతలు గుర్తుచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ఏమైనా లోపాలు ఉన్నాయా ప్రజలకు తగిన మౌలిక వసతుల కల్పనలో సమస్యలను తెలుసుకొని ప్రజలను కలుసుకోవడంలో తనకు ఎంతో మేలు జరిగిందన్నారు. ముఖ్యంగా పట్టణ పరిధిలో ప్రజల ముందుకు వెళ్లిన సమయంలో ఏ ఒక్కరూ సమస్యలు లేవనెత్తుకపోవడం సంతోషంగా ఉందన్నారు పంచాయతీలో తగినంత నిధులు లేవని కలెక్టర్ ను కలిసి నిధులు మంజూరు చేసుకునేందుకు కృషి చేస్తానన్నారు ఒకవేళ కలెక్టర్ ద్వారా నిధులు మంజూరు కాకపోతే ప్రభుత్వం ద్వారా ప్రయత్నిస్తానన్నారు. ఆ ప్రయత్నం కూడా విడిచి కొడితే చివరకు తన సొంత నిధులైన ఖర్చుపెట్టి మౌలిక వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఒకవేళ పనులు పూర్తి చేయకపోతే ఓట్లు అడిగేందుకు ప్రజల ముందుకు రానని ఆయన తెగేసి చెప్పారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేములపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి బండారు సూర్యనారాయణ రాగా నరసింహారావులు పాల్గొన్నారు.

## అప్పుతో అమృత పథక జీవో విడుదల చేసిన టిడిపి

ప్రొద్దుటూరు జూన్ 6, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని ప్రజలకు ప్రతిరోజు త్రాగునీటిని అందించాలని గత టిడిపి పాలనలో ఇచ్చిన అమృత పథకం జీవో అప్పుతో కూడుకున్నదని అది ప్రజలకు ఎంతో భారంగా నిలిచిందని మున్సి పల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత టిడిపి పాలనలోనే అమృత పథకం ద్వారా ప్రజలకు త్రాగునీటిని అందిం చేందుకు జీవో విడుదల చేసిందని ఆ జీవోను బయట పెట్టగలరా అన్న ప్రతిపక్ష నాయకుల సవాల్ ను ఆయన స్వాగతించారు. టిడిపి విడుదల చేసిన జీవోను ప్రజలకు వివరిం చేందుకు తాను సిద్ధమని ప్రతిపక్ష నేత కూడా సిద్ధం కావాలని సూచించారు. చర్చకు సిద్ధం కాకపోతే తదుపరి మాట్లాడే అర్హత ప్రతిపక్ష నాయకులకు లేదన్నారు. టిడిపి ఇచ్చిన జీవో వల్ల మున్సిపాలిటీ ని తాకట్టు పెట్టిన రుణం తో అమృత పథకం పూర్తి చేయాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిడిపి పాలకమండలిలో కేవలం ఎనిమిది కోట్ల మేర పనులు చేసి వదిలేసా రన్నారు. వైసిపి పాలకమండలి అధికారం చేపట్టిన తర్వాత సత్వర చర్యలు తీసుకొని పనులు పూర్తి చేశామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిపి 12 శాతం ఖర్చు చేస్తే మిగిలిన 88 శాతం మున్సి పాలిటీ పై భారం పడిందన్నారు. అదే జీవో గ్రాంట్ రూపంలో విడుదల చేసి ఉంటే మున్సి పాలిటీకి భారం పడేది కాదని పేర్కొన్నారు. ప్రతినెల ఋణము వడ్డీతో పాటు 80 లక్షలు బ్యాంకుకు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఇవేమీ తెలుసు కోకుండా ప్రతిపక్ష నాయకులు అసత్యాలు మాట్లాడి ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అన్నారు. సమావేశంలో కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి, అటవీశాఖ డైరెక్టర్ సానా ప్రతాపరెడ్డి వైసీపీ పట్టణ అధ్య క్షులు కామిశెట్టి బాబు వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి ఎమ్మార్పీఎస్ కార ప్రతినిధి సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను కించపరిచే విధంగా వాఖ్యలు చేయడం లోకేష్‌కు తగదు

### వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు

ప్రొద్దుటూరు జూన్ 6, ప్రభాతవార్త



యువగళం పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రొద్దుటూరులో చేపట్టిన పాదయాత్ర సందర్భంగా బీసీలకు కనీస ప్రాధాన్యత ఇవ్వకపోగా కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం లోకేష్‌కు తగదని వైసిపి ప్రజాప్రతినిధులు నాయకులు విమర్శించారు. మంగళవారం స్థానిక భావన ఋషి దేవాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి పల్లి లక్ష్మీదేవి నాగరాజు మాట్లాడుతూ ప్రొద్దుటూరు లో బీసీల సమస్యలపై మాట్లాడకుండానే బీసీల సమస్యలు విన్నానన్న నారా లోకేష్ వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. మున్సిపల్ కౌన్సిలర్ గా ఉన్న ఒక్క బీసీ మహిళా కౌన్సిలర్ ను కూడా నిలబెట్టుకోలేని టిడిపికి బీసీలు అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో టిడిపి చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసిన బొర్రా రామాంజనేయులు పొద్దుటూరులో బీసీలు అధికంగా ఉన్నారని జనాభా ప్రాతిపదికన ఎమ్మెల్యే సీటును కేటాయించాలని లోకేష్ ను కోరగా సమాధానం దాటవేస్తూ సంబంధం లేని నందం సుబ్బయ్య హత్య జరిగినప్పుడు బీసీలంతా మాట్లాడలేదేమి అని బెదిరింపు ధోరణితో కించపరిచే విధంగా మాట్లాడటాన్ని ఆయన తప్పు పట్టారు. 35 వ వార్డు కౌన్సిలర్ పిట్టా బాలాజీ మాట్లాడుతూ బీసీ సమస్యలను చర్చించాలని లోకేష్ తో బీసీ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయాలని కోరితే సమయం కేటాయించని టిడిపి బీసీలకు మేలు చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేవాంగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాగలక్ష్మి నరసింహారావు మాట్లా డుతూ బీసీలను కించపరుస్తూ మాట్లాడిన లోకేష్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు ఉప్పర మురళి తుపాకుల వెంకటరమణ చౌడం రవి, కౌన్సిలర్లు రావులకొల్లు అరుణ, అనిల్ కుమార్, టౌన్ బ్యాంకు డైరెక్టర్ గోదెన గంగాధర్, వైసిపి నాయకులు బండారు సూర్యనారాయణ బలిమిడి చిన్నరాజు పోసా భాస్కర్ రావులకొల్లు నాగేంద్ర మాజీ సర్పంచ్ వెంకటరమణ ఖమ్మం పాములేటి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## డయోరియా మరణాలు అరికట్టడమే లక్ష్యం

ప్రొద్దుటూరు అర్బన్ జూన్ 6, ప్రభాతవార్త




ఉధృత అతిసార నియంత్రణ పక్షోత్సవాలలో బాగంగా మంగళవారం వైఎంఆర్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ చావలి సునీల్ కుమార్ మాట్లుడుతు ఈనెల 5వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఈ పక్షవాలు జరుపుతున్నామని, కార్యక్రమంలో పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్స రాల లోపు చిన్నారులకు డయారియా, దానివల్ల సంభవించే మరణా లను పూర్తిగా అరికట్టడమే మన లక్ష్యం అన్నారు. అందుకు ప్రతి ఆరోగ్య కార్యకర్త, ఆశా సమిష్టి కృషిచేయాలన్నారు. అలాగే 0 నుండి 5 సంవత్సరారాల లోపు పిల్లలున్న ప్రతి ఇంటికి ఓఆర్ఎస్ పాకెట్స్ ఇవ్వాలన్నారు. ఇంటెన్సిఫైడ్ డయే రియా కంట్రోల్ పోర్ట్ నైట్‌పై ప్రతి ఇంటిలో అవగాహన కల్పించా లన్నారు. ఇంటిలో ఓఆర్ఎస్ తయారు చేసే విదానం, డయేరియా వచ్చిన పిల్ల లను ఎక్కడికి తీసుకెళ్లాలి అని అవగాహన కల్పించారు. అనంతరం వైఎంఆర్ కాల నీ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ సుబ్బారెడ్డి, వార్డు హెల్త్ సీక్రెటరీలు, ఆశాలు, యుపిహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఐఆర్ఎఫ్ ఇన్నోవేషన్ ర్యాంకుల్లో మెరిసిన కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల

కడప జూన్ 6, ప్రభాతవార్త



కంద్ర ప్రభుత్వ విద్య మంత్రిత్వ శాఖ(న్యూ ఢిల్లీ) సోమవారం విడుదల చేసిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ ఇన్నోవేషన్ - 2023 ముసాయిదాలో ఇంజనీరింగ్ విభాగంలో కె ఎస్ ఆర్ ఎం కళాశాల 151 -300 జాబితాలో ఎంపికైందని కళాశాల ప్రధాన చార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ఎన్ఐఆర్ఎఫ్ ఇన్నోవేషన్ లో ఉత్తమ ర్యాంకింగ్ కొరకై దేశంలోని వివిధ దిగ్గజ విద్యా సంస్థలు ఐఐటీలు, ఎన్ఐటీలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, రాష్ట్రీయ విశ్వవిద్యాలయా లు, అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలు పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ నుండి 12 ప్రముఖ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు 151-300 ర్యాంకింగ్ జాబితాలో చోటు సంపాదిచుకోగా అందులో కేఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాల ఎంపిక కావడం సంతోషం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విద్య మంత్రిత్వ శాఖ ప్రతి ఏటా ఉత్తమ ర్యాంకింగ్ ఎంపిక చేయడా నికి కళాశాలలో బోధన-అభ్యసనం సంస్థాగతీకరణ, ఇన్నోవేషన్ ఎంటర్ప్రెనర్ షిప్, ప్రీ ఇంకుబేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ప్రోటో టైప్ ఆవిష్కరణల ఉత్పత్తి స్టార్ట్- అప్, ఇండస్ట్రీ అసోసియేషన్ లతో కలసి సేవలను బలోపేతం చేయడం ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడం ప్రామాణికాలను పరిగణనలోనికి తీసుకొని ఎంపిక చేశారని తెలియ జేస్తూ భవిష్యత్తులో తమ కళాశాల మరింత ముందడుగు వేస్తూ ఎన్ఐఆర్ఎఫ్ ఇన్నోవేషన్‌లో మంచి ర్యాంకింగ్ రావడానికి కృషి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భం పట్ల కళాశాల వైస్ చైర్మన్ కందుల మదన్మోహన్ రెడ్డి, కర స్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ, కళాశాల రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగ సిబ్బంది, అధ్యాపక సిబ్బంది గొప్ప విజయాన్ని సాధించి నందుకు అభినందనలు తెలియజేస్తూ, అధ్యాపకులందరూ కొత్త ఆవిష్కరణలు, ఇంకుబేషన్లు, స్టార్టప్ పై దృష్టి సారించాలని, పరిశోధనలో చురుగ్గా పాల్గొనాలని కళాశాల అభివృద్ధికై అధ్యాపక సిబ్బంది మరింత కృషి చేయాలని తెలియ జేశారు.

## వేరుశనగ పంటను పరిశీలించిన మండల వ్యవసాయాధికారి

జమ్మలమడుగు, జూన్ 6, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని కొలవలి, ఉప్పలూరు రైతు భరోసా కేంద్రాలను మంగళవారం మండల వ్యవ సాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌బీకే సిబ్బంది అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా రాసి ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉంచుకోవాలన్నారు. రైతులకు వేరుశనక్కాయ విత్తనాల గురించి తెలియజేసి 40శాతం రాయితీతో రైతులు తీసుకెళ్లేలా చూడాలని సిబ్బందికి తెలిపారు. అనంతరం కొలవలి గ్రామంలో రైతు నల్లబల్లె ఓబయ్య తన 2 ఎకరాల విస్తీర్ణంలో వేరుశనపంట సాగు చేశారు. రైతు సాగు చేసిన పంటను పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు.

**అనుప ధాతు లోపం లక్షణాలు :**

మొదట ఏ పంటలో అయినా లేత ఆకుల మీదనే ఈ లోప లక్షణాలు కనిపిస్తాయి. అవి ఇనుము లోపం కనిపించిన పంటలో లేత ఆకుల్లో ఈనెలు ఆకుపచ్చగా ఉండి ఈనెల మధ్య భాగాలు పసుపు వర్ణం మారిపోతా యన్నారు. వేరుశనగ పూత దశలో ఉండలు దిగే సమయంలో ఒక ఎకరాకు 250 కిలోల జిప్సం వేసి నీరు పెట్టినట్లయితే గింజ నాణ్యంగా ఏర్పడి మంచి నూనె శాతం పెరిగి అధిక దిగుబడులు సాధించడం సులభమన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది ఎస్.రామసుందర్‌రెడ్డి, వెంకట రమణ, గ్రామ రైతులు కిశోర్, ఓబులు, మధు, రమేష్ పాల్గొన్నారు.

## ఎంపికైన కడప జిల్లా సీనియర్ స్విమ్మర్లు

కడప కార్పొరేషన్, జూన్ 6, ప్రభాతవార్త:



కడప జిల్లా సీనియర్స్ స్విమ్మింగ్ ఎంపికలను స్పోర్ట్స్ స్కూలులో స్పెషల్ ఆఫీసర్ బాషామొహిద్దీన్ ప్రారంభించారు. ఈ ఎంపికలను స్విమ్మింగ్ సెక్రటరీ రాజశేఖర్, స్విమ్మింగ్ కోచ్ రాజేంద్ర, దనుం జయరెడ్డి నిర్వహించారు. ఇక్కడ ఎంపికైన స్విమ్మర్లు ఈనెల 10వ తేదీన విజయవాడలోని గాంధీ నగర్ స్విమ్మింగ్‌ఫూల్‌లో రాష్ట్ర స్థాయిలో పాల్గొంటారని సెక్రటరీ రాజశేఖర్ తెలిపారు.

**సీనియర్స్ బాలుర విభాగం :**

ధనుంజయరెడ్డి యోగీశ్వర్‌రెడ్డి, నరేంద్ర, రామకృష్ణ, కృష్ణసాయి,మాదవలు ఎంపికయ్యారు.

**సీనియర్స్ బాలికల విభాగం :**

హిమబిందు, రాజ్యలక్ష్మి, జయలక్ష్మి, హేమలత, మౌనిక ఎంపికయ్యారు.

## ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న వైకాపా సర్కార్..

కడప కార్పొరేషన్, జూన్ 6, ప్రభాతవార్త:



ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ నెరవేరుస్తున్నారని 9వ డివిజన్ వైకాపా ఇన్‌ఛార్జి ఎ.ఎం.కిరణ్ పేర్కొ న్నా రు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుందన్నారు. రాష్ట్రంలో జనరంజకపాలన సాగుతోందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం వంటి చారిత్రాత్మక నిర్ణాణాలు తీసుకున్నారని కొనియాడారు. నామినేషన్ పదవుల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. మంగళ వారం కడప కార్పొరేషన్‌లో కిరణ్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అం జాద్ బాషా, మేయర్ కె.సురేష్ బాబు, కడప నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారని కొని యాడారు.

## క్షేత్రస్థాయిలో ఆశాలదే కీలక పాత్ర

### – మెడికల్ ఆఫీసర్ నిరంజన్‌కుమార్‌రెడ్డి


తంబళ్లపల్లె, జూన్ 6, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని ఆశా కార్యకర్తలు మారుమూల గ్రామాల్లోని ప్రజలకు వైద్య సేవలు క్షేత్రస్థాయిలో అందివ్వడానికి వారే కీలక పాత్ర పోషిస్తున్నట్లు కోసువారిపల్లె మెడికల్ ఆఫీసర్ నిరంజన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1వ తేదీ నుంచి 30 వరకు మలేరియా గురించి ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామ స్థాయిలో తిరిగి మలేరియాపై అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు తెలియజేయాలన్నారు. అదే విధంగా జూన్ 5వ తేదీ నుంచి 17వ వరకు ఐడీసీఎఫ్ ప్రోగ్రాం ద్వారా ఉధృత విరోచనాల నియంత్రణ కార్యక్రమం జరుగుతుందన్నారు. మండలంలోని 12 సచివాలయాలు, 21 పంచాయతీల్లోనూ ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఇంటింటా సర్వే నిర్వహించాలన్నారు. ఆశాలకు వివరించి వరల్డ్ పాపులేషన్ డే ప్రపంచ పర్యావరణ దినోత్సవం లెప్రసీ ప్రోగ్రాం ఈనెల 26 నుంచి జులై 17 వరకు జరుగుతోందన్నారు. పై కార్యక్రమాలన్నీ ఆశా వర్కర్లతో పాటు వైద్య సిబ్బంది నిర్వహించి సంపూర్ణ ఆరోగ్యానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.మునికుమార్, ఎంపీహెచ్ఈవో వెంకటరమణ, లలితమ్మ మండలంలోని ఆశా కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## అంటువ్యాధుల నియంత్రణపై అవగాహన



దువ్వూరు, జూన్ 6, ప్రభాతవార్త:

గ్రామాల్లో వివిధ రకాల అంటువ్యాధుల నియంత్రణపై అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు జిల్లా విద్య మరియు మాస్ అధికారి ప్రమీళ, ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.షమీరాలు అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యంలో ఆశా, ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నందున డయేరియా వస్తుందని దాని నివారణ, చికిత్స తదితర వాటిపై సూచించారు. ఆసుపత్రిలో కాన్పులు జరగాలని, సాధారణ కాన్పుల శాతం పెంచాలని, సిజేరియన్ కాన్పులు తగ్గించాలన్నారు. కొత్త దంపతులు తాత్కాలిక కుటుంబ నియంత్రణ పాటించి బిడ్డకు బిడ్డకు 3 సంవత్సరాలు ఎడం ఉండాలన్నారు. రక్తహీనత నివారణ చికిత్సలు, కుటుంబ డాక్టర్ విధానం, వ్యాధినిరోధక టీకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో విజయకుమారి, వైద్యసిబ్బంది శివరామయ్య, మురళీదర్‌మూర్తి, మేరీసువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## 24గంటల నీటి సరఫరాపై సమీక్ష

పులివెందుల రూరల్, జూన్ 6, ప్రభాతవార్త :



మున్సిపల్ ఇన్‌ఛార్జి వై ఎస్ మనోహర్‌రెడ్డి మంగళవారం పులివెందులలోని పలు వార్డులలో పర్యటించారు. నీటి సరఫరా సిబ్బంది మస్టర్ పాయింట్‌ను తనిఖీ చేశారు. పట్టణంలో ఎక్కడే కానీ నీటి సరఫరా పైపులైను లీకేజీలు ఉండకూడదన్నారు. ఎన్ని అక్రమ కుళాయిలు ఉన్నాయి, వాటిని రెగ్యులర్ చేయించే కార్యక్రమానికి ప్రతి ఒక్కరికీ సచివాలయం వారిగా టార్గెట్ విధించి పూర్తి చేయాలన్నారు. నీటి సరఫరా సిబ్బంది అందరు సమయానికి మస్టరుకు హాజరు అయ్యేలా ఇంజినీరింగ్ విభాగం వారు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజినీరు ఏక్‌నాథ్, నీటి సరఫరా సిబ్బంది పాల్గొన్నారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజితో అవస్థలు

వేంపల్లె, జూన్ 6, ప్రభాతవార్త :



వేంపల్లె మేజర్ పంచాయతీలో నత్తనడకన సాగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనుల వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులు డ్రైనేజి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ వేంపల్లె మేజర్ పంచాయతీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజికి ఏడాది కిందట రూ.92కోట్లు మంజూరైందన్నారు. 80కిలోమీటర్లకు గాను 20కిలోమీటర్ల మేర రాజీవ్‌కాలనీ, మదీనాపురం, తదితర ప్రాంతాల్లో ఇంకా 60కిలోమీటర్ల మేర పనులు ప్రారంభం కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి బాలం సుబ్బరాయుడు, వేంపల్లె మండల శాఖ అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఉత్తన్న, బద్రి, రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ఇంజినీరింగ్ పూర్తి చేసుకున్న వారికి ఉద్యోగాలు



పులివెందుల రూరల్, జూన్ 6, ప్రభాతవార్త :

పులివెందులలోని న్యాక్ భవనంలో ఏపీ ఎస్ఎస్‌డీసీ, సీడాప్, న్యాక్, స్కిల్ కాలేజి ఆధ్వర్యంలో గ్రీన్‌కో సహకా రంతో జరిగిన సోలార్ పివి ఇంజినీరింగ్ శిక్షణ తరగతులు మంగళవారంతో ముగిశాయి. ఇందులో భాగంగా శిక్షణ తీసుకున్న వారికి శ్రీసిటీలోని సీటెక్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్‌లో రూ.18500 వేతనంతో ఉపాధి అవకాశాలను కల్పించారు. అంతేకా కుండా విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. జీ20 సదస్సు సన్నాహక కార్యక్రమమైన జెన్భాగిదారిలో భాగంగా స్కిల్ మాస్టర్ తరగతులను వెబినార్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణాధికారి నాగార్జున, న్యాక్ అసిస్టెంట్ డైరెక్టరు రాకేష్, మాస్టర్ ట్రైనరు శ్యాంప్రసాద్, కోఆర్డినేటరు తరుణ్, న్యాక్ సిబ్బంది పాల్గొన్నారు.

## తహశిల్దారు మురళీకృష్ణ బదిలీ

చిట్వేలి, జూన్ 6 ప్రభాతవార్త



చిట్వేలి మండల రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మురళీకృష్ణ రాజంపేట సబ్‌కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయినట్లు విశ్వసనీయ సమాచారం.గతంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించి చిట్వేలి మండలంపై పట్టు ఉన్న మురళీ కృష్ణ తహశిల్దారుగా తనదైనశైలిలో రాణించి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. కాగా ప్రస్తుతం రాజంపేట సబ్‌కలెక్టర్ ఆఫీసులో ఎఓగా విధులు నిర్వహిస్తున్న శిరీషా చిట్వేలి నూతన తహశిల్దారుగా నియమింపబడినట్లు సమాచారం. ఈమె రైల్వేకోడూరు, రాజంపేట, పెనగలూరు, ఒంటిమిట్ట మండలాల్లోనే కాక గతంలో చిట్వేలిలో కూడా ఇన్‌ఛార్జి తహశిల్దారుగా విధులు నిర్వహించారు.

## తులసి వెంకట మస్తానయ్య సేవలు మరువలేనివి

– ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు



బద్వేలు అర్బన్, జూన్ 06 ప్రభాతవార్త :

ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ కమిటీ సభ్యుడు కీ॥శే॥ తులసి వెంకట మస్తానయ్య ద్వితీయ వర్ధంతి పురస్కరించుకొని మైదుకూరు రోడ్‌లోని ఆర్ అండ్ బి అతిథిగృహం వద్ద సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమాన్ని వారి కుమారుడు, తులసి మెడికల్స్ తులసి వెంకట శివ తేజ, సతీమణి హారిక ప్రియ కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగా నిలిచి అమ్మవారిశాల అభివృద్ధికి వారి వంతు కృషి చేస్తూ పది మందిలో మంచి గుర్తింపు తెచ్చుకొని కానరాని లోకాలకు వెళ్ళి కీ॥శే॥ తులసి వెంకట మస్తానయ్య మృతి బాధాకరం అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ద్వితీయ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు.

## ప్రజలందరికీ శుద్ధి జలం అందించడమే ధ్యేయం

– పెద్దబిడికిలో మినరల్ వాటర్‌ప్లాంట్ ప్రారంభం

సంబేపల్లె, జూన్ 6, ప్రభాతవార్త:

ప్రజలందరికి శుద్ధి జలం అందించడమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, కార్మిక, కర్మాగారాల, బాయిలర్ల మరియు ఇన్సూరెన్స్ వైద్య సేవల ప్రభుత్వ కార్యదర్శి హరిజవహర్‌లాల్ నాయక్, జిల్లా కలెక్టర్ గిరీషలు పేర్కొన్నారు. సంబేపల్లె మండలం పెద్దబిడికిలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, కార్మిక కర్మాగారాల బాయిలర్ల మరియు ఇన్సూరెన్స్ వైద్యుసేవల ప్రభుత్వ కార్యదర్శి, జిల్లా కలెక్టర్‌లు పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో మినరల్ ప్లాంట్ ఏర్పాటు కావడంపై ఆ ప్రాంత ప్రజల్లో ఆనందం వ్యక్తమైంది. మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటుకు కృషి చేసి శుద్ధిజలం అందించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి ఆ ప్రాంత ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గొర్ల ఉపేంద్రారెడ్డి, గొర్ల రమేష్‌రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఎన్‌సీ బాలూనాయక్, సర్పంచ్ వెంకటరమణ నాయక్, ఆవుల మల్లికార్జునరెడ్డి, ఎంపీటీసీలు సీతమ్మ, శ్రీదర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దేవపట్ల వెంకటరామిరెడ్డి, వీవీ ప్రతాప్‌రెడ్డి, శ్రీనూ నాయక్, మహేంద్ర నాయక్, తిరుపాల్ నాయక్, రామమూర్తి నాయక్, కిశోర్‌రెడ్డి, మహేశ్వర, మాధవ నాయుడు, దేవాదాయ శాఖ జిల్లా అధికారులు విశ్వనాథ్, శంకర్ బాలాజీ, డీఈ గంగయయ, ఈఓలు కొండారెడ్డి, రమణారెడ్డి, తహసీల్దార్ మహేశ్వరి భాయి, ఎంపీడీవో నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందించే దేవాలయాలు

రామాపురం, జూన్ 6ప్రభాతవార్త:



గ్రంథాలయాలు విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించే దేవాలయాలు లాంటివని నల్లగుట్టపల్లి సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, రాష్ట్ర వడ్డెర సంఘం డైరెక్టర్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన రామాపురంలోని శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాలను సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయాలకు వచ్చేందుకు అలవాటు చేసుకోవాలని గ్రంథాలయాలు వనియోగించుకోవడం వల్ల విద్యార్థుల మేధాశక్తి పెంపొందడమే కాకుండా విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని ఇస్తుందన్నారు. విద్యార్థులకు వేసవి సెలవులు ఇచ్చిన దృష్ట్యా వారు ఇళ్ల వద్ద వారి సమయం వృధాకాకుండా ఉండేందుకు ప్రతిదినం గ్రంథాలయాలను వినియోగించుకోవాలని గ్రంథాలయాల్లో విద్యార్థులకు పనికి వచ్చే పుస్తకాలతో పాటు ప్రతిరోజు దినపత్రికలు మ్యాగ్జిన్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సూర్యనారాయణరెడ్డి, స్థానిక పుస్తక నిక్షిప్త కేంద్రం అమలుకర్తలు పాల్గొన్నారు.

## తిరునాళ్లు తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు

– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

సంబేపల్లె, జూన్ 6, ప్రభాతవార్త:



జాతరలు తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సంబేపల్లె మండలంలోని దేవపట్ల మాతమ్మ తిరునాళ్ల సందర్భంగా ఎస్.సోమవరం గ్రామంలోని దిగువ నల్లగుట్టపల్లెలో వైస్ ఎంపీపీ పొత్తూరి రవీంద్రనాయుడు సారథ్యంలో కట్టిన చాందినీ బండి పూజలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ పొత్తూరి రవీంద్ర నాయుడు, వారి సోదరుడు పొత్తూరి వేణుగోపాల్ నాయుడులు ఇచ్చిన విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి, సర్పంచ్ పాల వెంకట రమణ నాయుడు, ఎంపీటీసీ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీ జయరామిరెడ్డి పై దాడి, తీవ్రగాయాలు

గోపవరం,6 ప్రభాతవార్త;



మండల జడ్పీటీసీ కలువాయి జయరామిరెడ్డి పై సుబ్బరాయుడు అనే వ్యక్తి దాడికి పాల్పడ్డాడు.మంగ్లవారం తెల్లవారుజామున ఆయన స్వగ్రామమైన టి సండ్రపల్లెలో ఈ ఘటన జరిగింది.జడ్పీటీసీ జయరామిరెడ్డికి తీవ్ర గాయాలైయ్యాయి.వైద్యం కోసం బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.మెరుగైన వైద్యం కోసం కడప ప్రభుత్వాసుపత్రికి బాదితున్ని తరలించారు.ఈ మేరకు ఎస్ఐ చంద్రశేఖర్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు.అయితే మద్యం మత్తులో తెల్లవారు జామున ఒక పెద్ద మనిషిపై దాయికి పాల్పడడం చాలా బాదాకరమైన విషయం అని ఆగ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తోన్నారు.ఇటు వంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా సంబందిత అదికారులు తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## గ్రంథాలయాలను వినియోగించుకోవాలి



దువ్వూరు, జూన్ 6, ప్రభాతవార్త:

పాఠశాలల్లో చదివే విద్యార్థులకు గ్రంథాల యాలకు ప్రతి రోజు వచ్చి చదువుకొని వినియోగిం చుకోవాలని గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. వేసవి శిక్షణ శిబిరాలు ఈనెల 7వ తేదీ ముగుస్తున్నాయని శిబిరాలు అయిన తరువాత కూడా గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు చదువుకోవాలన్నారు. మంగళవారం 20 మంది విద్యార్థులు హాజరై పుస్తక పఠనం చేశారు. అలాగే చదవడం, రాయడం తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పదవీవిరమణ చేసిన ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



పులివెందుల, జూన్ 6, ప్రభాతవార్త :

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి, జడ్పీటీసీ సభ్యుడు బయపురెడ్డిలు పేర్కొన్నారు. వేముల మండల ప్రజా పరిషత్ సభా భవనంలో ఎంపీపీ చల్లా గంగాదేవి అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ బయపురెడ్డి, ఎంపీపీ చల్లాగంగాదేవిలు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం మనదే అన్నారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అలసత్వం వహించవద్దని, అధికారులు సమన్వయంతో పనిచేసి సకాలంలో పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. మండలంలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాల విషయంలో అధికారులు లబ్ధిదారులను ఇబ్బందులు పెడుతున్నారని సభ్యులు సమావేశం దృష్టికి తెచ్చారు. పూర్తయిన ఇళ్లకు బిల్లులు పెట్టాలని అడుగుతున్నా డీఈ లాగిన్‌లో ఉన్నాయని హౌసింగ్ ఏఈ రామసూరారెడ్డి చెప్పడంతో మండల వైకాపా కన్వీనరు నాగేళ్ల సాంబశివారెడ్డి, వైకాపా నాయకుడు వెంకట నారాయణలు ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సమావేశానికి డీఈ రావాలని పట్టుపట్టారు. డీఈ వచ్చి సమాధానం వచ్చేంత వరకు మాట్లాడవద్దని సూచించడంతో మాట్లాడకుండా వెళ్లిపోయారు. పండ్లతోటల పెంపకంపై దృష్టి పెట్టేలా రైతులను ప్రోత్సహించాలని ఉపాధి ఏపీడీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలో ఉపాధి పనుల సంఖ్యను పెంచాలన్నారు. మండల సమావేశానికి హాజరు కాని అధికారులపై తీర్మాణం చేసి కలెక్టరుకు నివేదించాలని సభ్యులు తీర్మానించారు. వ్యవసాయాధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ రైతుభరోసా అందిస్తున్నామని, సబ్సిడీపై వేరుశెనగ కాయలు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయరాఘవెడ్డి, మండల ఉపాధ్యక్షులు లీలావతి, నరసింహారెడ్డి, ఐసీడీఎస్ అధికారిణి సునీత, ఉపాధి ఏపీడీ సుబ్బారెడ్డి, పీఆర్ ఏఈ అబ్దుల్, శివారెడ్డి, ఏవో చెన్నారెడ్డి, సర్పంచులు నాగేళ్ల మహేశ్వరరెడ్డి, నారాయణరెడ్డి, నిర్మల, చంద్ర, చెన్నారెడ్డి, అర్జున, రామాంజనేయరెడ్డి, రంగనాథం, గంగరాజు, రామాంజనేయులు, నాగప్ప, ఎంపీటీసీలు మల్‌రెడ్డి, లక్ష్మిదేవి, బాబ్‌జాన్, కోఆప్షన్ మండి మాపీరా, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

## తిరుప్పావడ సేవలో శ్రీవారు

బద్వేలు రూరల్, జూన్ 06 ప్రభాతవార్త :



మండల పరిధిలోని అనంతరాజపురం (లక్ష్మీపాళెం) గ్రామంలో వెలసి వున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో వేకువజాము నుండే సుప్రభాత సేవ వేద మంత్రోచ్చరణలతో స్వామివారికి పంచగవ్యము, గోపుర శుద్ధి, శయ్యాధివాసము, కలశ శుద్ధి, ఆధివాసము, హోమము, మంగళ హారతితో ఉదయం స్వామివారికి వివిధ రకాల కార్యక్రమాలను వైభవంగా నిర్వహించడం జరిగింది. సాయంకాలం వేళ శ్రీ మహా సుదర్శన హోమము, పరివార హోమము, మూలమంత్ర, పంచసూక్త హోమము, మహా మంగళహారతి (శ్రీ మహాలక్ష్మి హోమము) నిర్వహించారు. స్వామివారికి పలువురు భక్తులు విచ్చేసి స్వామివారి కార్యక్రమాలను తిలకించారు. అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## పది ప్రశ్నపత్రం బయటికి

చిట్వేలి, జూన్ 6 ప్రభాతవార్త



పదో తరగతి సప్లమెంటరి పరీక్షల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన గణిత ప్రశ్నపత్రం పరీక్ష హాలు నుంచి బయటకు వెళ్లిన సంఘటన చిట్వేలి ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. పరీక్ష నిర్వహికులు చీఫ్ సూపరింటెండెంట్ జిలానిబాషా, డిపార్టుమెంట్ ఆఫీసర్ గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన పరీక్షలో 11 గంటల ప్రాంతంలో కిటికీ దగ్గర కూర్చొన్న ఒక విద్యార్థి బయట ఉన్న ఓ యువకుడికి ప్రశ్నపత్రం అందించారన్నారు. దీన్ని గమనించిన ఇన్విజిలేటర్ పోలీసు సిబ్బందికి విషయం తెలిపి సమాయత్తం చేయడంతో 20 నిముషాల వ్యవధిలోని ప్రశ్నపత్రాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. జిల్లా విద్యాశాఖాధికారికి విషయం తెలిసి తాను ఇచ్చిన ఆదేశాల ప్రకారం పరీక్షను యదావిధిగా నిర్వహించమన్నారు. ఇట్టి చర్యకు పాల్పడ్డ విద్యార్థిని పోలీసులు విచారిస్తున్నారన్నారు. ఈ విషయం తెలుసుకున్న డిఎస్‌పి చైతన్య మండల ఎస్ఐ సుభాస్‌చంద్రబోస్‌తో కలిసి పరీక్ష సెంటర్ సందర్శించారు. ఇలాంటి సంఘటన జరగకుండా పోలీసులు పటిష్టంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. కాగా భద్రతా వైఫల్యంతోనే సంఘటన జరిగిందని పలువురు చర్చించకుంటున్నారు.

## హనుమంతునికి విశేష పూజలు

బద్వేలు అర్బన్, జూన్ 06 ప్రభాతవార్త :



పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ అర్చకులు వీరేశాచార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి తెల్లవారుజామునే పంచామృతాభిషేకం, ఆకు పూజ, కుంకుమార్చన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా తుమ్మలపెట సురేష్ బాబు, సతీమణి జయప్రదా దేవి, సూరు వెంకట సుబ్బారావు, సతీమణి ప్రసన్న లక్ష్మీ వారికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ప్రసాద్ దంత వైద్యశాల నిపుణులు డా॥ సత్య ప్రసాద్ కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ నిర్వాహకులు స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించి, శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమణ భక్తులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధులను ఆదుకుంటాం

– యాదవ సంఘం అధ్యక్షులు బుర్రి రాజా యాదవ్



బద్వేలు, జూన్ 06 ప్రభాతవార్త :

అనేక రకాలుగా ఆదరణ కోల్పోయి ఆశ్రమాన్ని ఆశ్రయించిన అనాధ వృద్ధులకు చేయూతనిస్తామని యాదవ సంఘం అధ్యక్షులు బుర్రి రాజా యాదవ్ అన్నారు. మంగళవారం తెలుగు గంగ కాలనీలోని ఆనంద నిలయం నిరాశ్రయుల వసతిగృహంలోని అనాధ వృద్ధులకు రుచికరమైన భోజనం, పండ్లు, స్వీట్లను బుర్రి రాజా యాదవ్ సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి, బిజివేముల రమణారెడ్డి, సండ్రా శ్రీనివాస్ యాదవ్, ఆవుల జయరాం యాదవ్, గురు చరణ్ కుమార్‌తో పాటు పలువురు మాట్లాడుతూ ఆశ్రమంలో ఉండే అనాధ వృద్ధులను దృష్టిలో పెట్టుకొని యాదవ సంఘం అధ్యక్షులు బుర్రి రాజా యాదవ్ వారికి రుచికంమైన భోజనం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడం కాకుండా అనాధ వృద్ధులకు చేయూతనిస్తామని తెలియజేయడం సంతోషకరం అని, అనంతరం ఆసరా కోల్పోయిన పలువురు వృద్ధులను ప్రేమానురాగాలతో పలకరించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమలో ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్, పలువురు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య విద్యార్థులు మెరిట్ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

– ఆవోపా కమిటీ అధ్యక్షులు నూకల రెడ్డెయ్య

బద్వేలు అర్బన్, జూన్ 06 ప్రభాతవార్త :



ఇటీవల వెలువడిన 10వ తరగతి, ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులు ఆవోపా వారి మెరిట్ అవార్డులకు ముందస్తుగా ఈ నెల 30వ తారీఖు లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆవోపా కమిటీ అధ్యక్షులు నూకల రెడ్డెయ్య, సెక్రటరి జొన్నలగడ్డ శ్రీధర్, ట్రెజరర్ పత్తి రాఘవేంద్రరావు, ఆవోపా స్టేట్ మెంబర్స్ ఉరిమి సుబ్బారావు, చప్పరపు సుబ్బారావు, ఆవోపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ యల్లనూరు వెంకట రమణ, బచ్చు సురేష్ బాబు, గొల్ల మండల వేణుగోపాల్ రామకృష్ణ, పబ్బతి సత్యనారాయణ, చక్రపాణితో పాటు పలువురు ఆవోపా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వార్త విలేకరితో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆవోపా కమిటీ ఆధ్వర్యంలో బద్వేలు ప్రాంతంలో 10, ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెరిట్ అవార్డుల క్రింద ప్రోత్సాహం, మెమెంటో అందజేయడం జరుగుతుందని, కావున ఆర్యవైశ్య విద్యార్థులు ఈ నెల 30వ తారీఖు లోపల మెరిట్ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## బైక్‌ను ఢీకొన్న కారు – వ్యక్తి మృతి

రామాపురం, జూన్ 06ప్రభాతవార్త:



కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వల చెరువు పార్కింగ్ స్థలం వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బైకును కారు ఢీకొనడంతో మోటర్ బైక్ నడుపుతున్న దర్బార్ బాషా(35) అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు టి. సుండుపల్లి మండలం రాయవరంకు చెందిన దర్బార్ బాష ఇంటి వద్ద నుంచి ఎపి39 ఎల్ఆర్ 9400 నెంబర్ గల మోటర్ బైక్‌పై గువ్వలచెరువుకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో గువ్వలచెరువు లారీ పార్కింగ్ వద్దకు వెళ్లగానే వెనుకవైపు నుంచి కడప వైపు నుంచి రాయచోటికి వెళ్తున్న ఎపి39 సిఎ 6663 నెంబర్ గల కారు మోటర్ బైక్‌ను ఢీకొంది. ఈ సంఘటనలో దర్బార్‌బాష మృతి చెందాడు. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతున్ని లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

## జగనన్నకు చెబుతాం అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి



రాయచోటి, జూన్ 06ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశాల మేరకు మంగళవారం రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన సమావేశహాలులో జగనన్నకు చెబుదాం అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి ఒకరోజు శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం అర్జీలను చూస్తున్న జిల్లా స్థాయి అధికారులు వారి కార్యాలయ సిబ్బంది, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, పిఎంయు, జిల్లా ఆడిట్ టీమ్ అధికారులందరికీ జిల్లా ఇన్‌చార్జ్ అధికారులు శ్రీనివాస్, సంపత్‌ల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమం యొక్క తేడాలను వాటి ప్రాధాన్యతలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. అర్జీలకు సంబంధించి సంతృప్తికర స్థాయి పెంచడం, రీఓపెన్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపైన దృష్టి కేంద్రీకరించాల్సిన అంశాలపై అధికారులందరికీ శిక్షకులు వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో బాలకృష్ణ, జిఎస్‌డబ్ల్యుఎస్ అధికారి మనోహర్‌రాజు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు జగనన్న

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

గాలివీడు, జూన్ 6 ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమానికి మారు పేరు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని, మాట తప్పని నాయకుడిగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడంలో దేశానికే జగనన్న ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెలిగల్లు ,తూముకుంట గ్రామాల్లోని పల్లెల్లో గడప గడప కు మన ప్రభుత్వం లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.గ్రామంలోని గడప గడప కు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ మహిళలును ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఆయా గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు శ్రీకాంత్ రెడ్డికి గజమాలలు వేసి దుస్సాలువాలతో సత్కరించి ఆత్మీయ స్వాగతం పలికారు.జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్రలా నిలిచిపోయారని అన్నారు.మరో మారు జగనన్న ను ముఖ్యమంత్రి చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ప్రజాధరణలో తండ్రికి మించిన తనయుడిగా జగన్మోహన్ రెడ్డి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నాగ భూషణ్ రెడ్డి, మండల జె.సి.ఎస్ కన్వీనర్ ఖాదర్ మొద్దీన్(ఎస్.కె)ఆయా గ్రామాల వైసీపీ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు స్థానిక వైఎస్సార్సీపీ నాయుకులు, కార్యకర్తలు, మండలంలోని పలు శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



